జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 159 | హైదరాబాద్, ఆగష్టు 22 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## తెలంగాణలో బారాస..

# ఎన్నికల శంఖారావం

### కేసీఆర్ రెండు స్థానాల నుంచి పోటీ... గజ్వేల్ - కామారెడ్డి



హైదరాబాద్: చెప్పింది చెప్పినట్టే తెలంగాణలో BRS అందరికంటే ముందు ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది చివర్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను BRS అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. పంచమి తిథి మంచిరోజు కావడంతో ఇదే శుభముహూర్తంగా భావించి కేసీఆర్ అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. ఎప్పటిలాగే.. సిద్దిపేట నుంచి హరీశ్ రావు, సిరిసిల్ల నుంచి KTR యథావిధిగా పోటీ చేయనున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల రేస్ ప్రారంభించింది. అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించారు CM KCR. అభ్యర్థుల్లో పెద్దగా మార్పులు చేర్పులు చేయలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. వేములవాడ, బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, వైరా, కోరుట్ల, స్టేషన్ ఘన్‌పూర్, ఉప్పల్ సిట్టింగ్ అభ్యర్థులను మార్చినట్లు ప్రకటించారు. కోరుట్లలో విద్యాసాగర్‌రావు కోరిక మేరకే ఆయన స్థానంలో కుమారుడు డా. సంజయ్‌కు టికెట్ ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ లెక్కన ఏడుగురు సిట్టింగులకు టికెట్లు ఇవ్వడం లేదని సీఎం చెప్పారు. ఉప్పల్‌లో బేతి సుభాష్‌రెడ్డి స్థానంలో బండారు లక్ష్మారెడ్డి, ఆసిఫాబాద్‌లో ఆత్రం సక్కు స్థానంలో కోవా లక్ష్మి, వైరాలో రాములునాయక్ స్థానంలో మదన్‌లాల్, ఖానాపూర్‌లో రేఖానాయక్ స్థానంలో భూక్యా జాన్సన్ రాథోడ్, వేములవాడలో చెన్నమనేని స్థానంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు, స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్య స్థానంలో కడియం శ్రీహరి, బోథ్‌లో రాథోడ్ బాపురావు స్థానంలో అనిల్ జాదవ్, కోరుట్లలో విద్యాసాగర్‌రావు స్థానంలో ఆయన కుమారుడు డా. సంజయ్ పోటీ చేయబోతున్నట్లు సీఎం తెలిపారు. నర్సాపూర్, జనగామ, గోషామహల్, నాంపల్లి సీట్లు హోల్డ్‌లో పెట్టారు. గజ్వేల్, కామారెడ్డి 2 స్థానాల్లో ఈ సారి సీఎం కేసీఆర్ పోటీ చేయనున్నారు.

## కేసీఆర్ స్వయంగా..

# తన ఓటమిని ఒప్పుకున్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డికి పారిపోతున్నారని తాను మొదటి నుంచి చెప్తున్నానని టీపీసీపీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనపై స్పందించిన ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొంతులో భయం, ఓటమి స్పష్టంగా కనిపించిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్ట్ చూసిన తర్వాత రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఏర్పడిందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో మార్పు చేసి కేసీఆర్ ఓటమిని ఒప్పుకున్నారన్నారు. గజ్వేల్‌లో ఓడిపోతానని భయంతోనే కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని.. కేసీఆర్ స్వయంగా తన ఓటమిని

### కేటీఆర్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం..



ఒప్పుకున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను గజ్వేల్, కామారెడ్డి రెండు స్థానాల్లో ఓడించి తీరుతారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ ఎనలేని సేవ చేశారని.. కేసీఆర్ సొంత జిల్లా సిద్దిపేటకు వెళ్లకుండా కామారెడ్డికి ఎందుకు వెళు_న్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 50 ఎండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని అడగడానికి సీఎం కేసీఆర్‌కు సిగ్గు ఉండాలని, రెండు అవకాశాలు ఇస్తే ఏం చేశారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

కేసీఆర్ ఉద్యమం చేయడం.. కాకపోతే కాంగ్రెస్ నాయకులు ఉద్యమాన్ని నిలబెట్టారని అన్నారు. 2014 కంటే ముందు జరిగిన ప్రతి నిర్ణయంలో కేసీఆర్ ఉన్నారని, అప్పుడు జరిగింది పాపమే అయితే... ఆ పాపంలో ఆయనకు భాగం ఉన్నట్టే కదా.. ఆనాటి పాపాలకు కేసీఆర్ పాపాల భైరవుడని అన్నారు. తెలంగాణ అభివృద్ధి అంతా కాంగ్రెస్ చేసిందేనని, 50 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చర్చకి సిద్ధమా? అని సవాల్ విసిరారు. 2014 నుండి 2023 వరకు రూ. 23 లక్షల కోట్ల బడ్జెట్‌తో సీఎం కేసీఆర్ ఏం చేశారో చర్చకు సిద్ధమా? అన్నారు. ఉచిత విద్యుత్, పెన్షన్ లాంటి ఆలోచన చేసింది..

(మిగతా 2లో..)

# ఆసియా కప్‌నకు ఇండియా టీమ్ ఖరారు

ఢిల్లీ:గత కొన్నిరోజులుగా క్రికెట్ ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. ఆసియా కప్‌లో ఏయే ప్లేయర్స్ జట్టులో భాగం కానున్నారు.! శ్రీలంకకు వెళ్లే ఆటగాళు ఎవరు.? సరిగ్గా 13 రోజుల తర్వాత పాకిస్థాన్‌తో పోటీపడే జట్టులో ఎవరుంటారు.? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరికేశాయి. ఆసియా కప్ 2023 కోసం 17 మంది సభ్యులతో కూడిన టీమ్ ఇండియా జట్టును సోమవారం బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో ఈ జట్టు బరిలోకి దిగుతుంది. ఇక రోహిత్‌కు డిప్యూటీగా హార్దిక్ పాండ్యా వ్యవహరించనున్నాడు.ఆగష్టు 30న పాకిస్థాన్, నేపాల్ మధ్య మ్యాచ్‌తో ఆసియా కప్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 2న టీం ఇండియా తన తొలి మ్యాచ్ ఆడనుంది. భారత్ ఎదుర్కునే తొలి సవాల్ పాకిస్థాన్‌తోనే. ఈ రెండు జట్లు



శ్రీలంకలోని పల్లెకెలె స్టేడియంలో అమీతుమీ తేల్చుకోనున్నాయి. గ్రూప్ ఏ, గ్రూప్ బీలో కలిపి మొత్తంగా 6 జట్లు ఈ టోర్నీలో ఆద్యంతం తలబడనున్నాయి. భారత్, పాకిస్థాన్‌లు గ్రూప్-ఏలో చోటు దక్కించుకున్నాయి. ఇక ఆసియా కప్‌లో టీమ్ ఇండియా షెడ్యూల్ విషయానికొస్తే.. సెప్టెంబర్ 2న పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్, సెప్టెంబర్ 4న నేపాల్‌తో రెండో మ్యాచ్ ఆడనుంది.

# ఎన్నికలవేళ కెసిఆర్ క్యాబినెట్ విస్తరణ..!!

హైదరాబాద్: అభ్యర్థుల ప్రకటన ముగిసింది.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతోంది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంత్రివర్గ విస్తరణకు రెడీ అవుతోంది. మంగళవారం లేదా బుధవారం.. ఈ రెండు రోజుల్లో ఎప్పుడైనా రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. మంత్రివర్గంలో ఉన్న ఒక ఖాళీని భర్తీ చేసే అవకాశం ఉంది. గతంలో ఈటెల రాజేందర్ బర్తరఫ్‌తో ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయనున్నారు సీఎం కేసీఆర్. సామాజిక సమీకరణాల కోసం విస్తరణలో భాగంగా బండ ప్రకాష్ లేదా మాజీ మంత్రి మహేందర్‌రెడ్డికి చోటు దక్కే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాష్ట్ర ప్రభుత్వం సమయం అడిగినట్లుగా తెలుస్తోంది. అయితే, రాజ్ భవన్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. ఈ రెండు రోజుల్లో సమయం ఇస్తే వెంటనే మంత్రి వర్గ విస్తరణ ఉండదనుంది. రానున్న ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థులను ఇవాళ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో తాజాగా మంత్రివర్గ విస్తరణ వార్తలు రావడం



ప్రాధాన్యత సంతరించుకుంది.కేసీఆర్ పరిశీలనలతో బండ ప్రకాష్, పట్నం మహేందర్ ఉన్నారు. ఇందులో ముదిరాజ్ సామాజికవర్గం నుంచి రేసులో బండ ప్రకాష్ .. రెడ్డి సామాజికవర్గం నుంచి పట్నం మహేందర్ రెడ్డి ఉన్నారు. ఎమ్మెల్సీలుగా ఉన్నారు ఇద్దరు నేతలు. మండలికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న బండ ప్రకాష్ కొన్నారు.ప్రస్తుతం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాండిచ్చేరిలో ఉన్నారు.

## ఇండియా కూటమి

# సమావేశానికి హాజరుపై సీఎం క్లారిటీ



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి ఏర్పడిన I.N.D.I.A. కూటమి మూడో సమావేశం ముంబైలో జరుగనున్న నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ వైఖరిపై ఆ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారంనాడు స్పష్టత ఇచ్చారు. ముంబై సమావేశానికి తాము వెళ్తామని, కూటమి వ్యూహం ఏమిటనే దానిపై ఆ తర్వాత తెలియజేస్తామని చెప్పారు. ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లో విజయం కోసం సిద్ధంగా ఉండాలని పార్టీ ఢిల్లీ యూనిట్‌కు కాంగ్రెస్ ఇటీవల పిలుపునివ్వడంతో ఆ పార్టీ నేతలు, ఆప్ నేతల మధ్య మాటల యుద్ధం చేటుచేసుంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో ముంబైలో ఇండియా కూటమి సమావేశం జరుగనుంది.అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార ర్యాలీల్లో అటు బీజేపీని, ఇటు కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ర్యాలీలో రాష్ట్రాన్ని రెండు పార్టీలు (బీజేపీ, కాంగ్రెస్) గత 75 ఏళ్లుగా పాలిస్తున్నాయని, ఏ పార్టీ కూడా రాష్ట్రానికి కరెంటు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. "మీకు పవర్ (విద్యుత్) సప్లయ్ కావాడంలో ఆప్‌కు ఓటేయండి. పవర్ అక్కర్లేదనుకుంటే ఆ రెండు పార్టీలకే వేయండి" అని అన్నారు. దీనిపై కూడా కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ వర్గాల విమర్శలు గుప్పించాయి.

**మూడో సమావేశం**

ఇండియా కూటమి మూడో సమావేశం ముంబైలో ఈ నెలాఖరులో జరగనుంది. నేషనల్ క్యాపిటల్ బిల్లుకు మద్దతిచ్చే విషయంలో కాంగ్రెస్ ఏటూ తేల్చకపోవడంతో బీహార్‌లో జరిగిన తొలి ఇండియా కూటమి సమావేశానికి 'ఆప్' దూరంగా ఉంది. అయితే, ఆ తర్వాత ఆర్డినెన్స్ బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో బెంగళూరులో జరిగిన ఇండియా కూటమి రెండో సమావేశంలో ఆప్ పాల్గొంది. ఇప్పుడు ముంబై సమావేశానికి కూడా సిద్ధమవుతోంది.

## ఎమ్మెల్యే టికెట్లు ప్రకటించిన

# బీఆర్ఎస్‌కు ఫస్ట్ షాక్



హైదరాబాద్: ఎమ్మెల్యే టికెట్లు ప్రకటించిన బీఆర్ఎస్‌కు ఫస్ట్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ టికెట్ ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు దక్కకపోవడంతో ఆమె భర్త కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. రేపోమాపో ఎమ్మెల్యే రేఖా నాయక్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఖానాపూర్ (ఎస్టీ) నియోజకవర్గం టికెట్‌ను భూక్యా జాన్సన్ రాథోడ్‌నాయక్‌కు సీఎం కేసీఆర్ ఇచ్చారు. దీంతో తనకు టికెట్ దక్కలేదన్న అసంతృప్తితో రేఖా నాయక్, ఆమె వర్గం మొత్తం కాంగ్రెస్ చేరనున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఖానాపూర్ (ఎస్టీ) నియోజకవర్గం టికెట్‌ను భూక్యా జాన్సన్ రాథోడ్‌నాయక్‌కు సీఎం కేసీఆర్ ఇచ్చారు. దీంతో తనకు టికెట్ దక్కలేదన్న అసంతృప్తితో రేఖా నాయక్, ఆమె వర్గం మొత్తం కాంగ్రెస్ చేరనున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact
9441503772, 9000621111

TS Contact
9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV
NEWS IS RIGHT

# షర్మిల... వ్యూహామేంటో..?



హైదరాబాద్, ఆగస్టు 19, :అన్నీ అయిపోయాయ్. రేపోమాపో కాంగ్రెస్‌లో కలవడమే మిగిలిందనుకున్నారు. తను కూడా ఢిల్లీ పెద్దలకు టచ్‌లో ఉన్నారు. కర్నాటక పీసీసీ చీఫ్ డీకేతో అన్ని అంశాలు మాట్లాడుతున్నారు. కానీ నేడోరేపో అంటున్నా ఆ ప్రక్రియ దిశగా అడుగుపడటం లేదు. ఆమె కూడా అవునని ఒప్పుకోవడం లేదు. కాదని ఖండించడం లేదు. కాంగ్రెస్‌లో చేరతారో లేదోగానీ.. మళ్లీ అమ్ములపొదిలోని అస్త్రాలైతే బయటికి తీస్తున్నారు వైఎస్ షర్మిల. గ్యాప్ రాలేదు.. నేనే తీసుకున్నానన్నట్టు మళ్లీ న్యూస్‌లోకొచ్చారు వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌కి టూర్ ప్లాన్ చేసుకున్నారు. అయితే పర్యటనకు అనుమతి లేదంటూ పోలీసులు షర్మిలను హౌస్ అరెస్ట్ చేయటంతో లోటస్‌పాండ్ దగ్గర కాసేపు టెన్షన్ వాతావరణం నడిచింది. కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేస్తారన్న ప్రచారం తర్వాత.. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్నారు వైఎస్ షర్మిల. కానీ మళ్లీ ఇప్పుడు యాక్టివ్ కావటంతో కాంగ్రెస్‌లో ఆమె చేరిక ఉన్నట్టా లేనట్టా అన్న చర్చ మొదలైంది. పోలీసులు తనను ఇల్లు కదలనివ్వకపోవటంతో.. వారికి హారతి ఇచ్చి మరీ నిరసనకు దిగారు షర్మిల. తాజా పరిణామాలతో అవసరమైతే ఒంటరి పోరాటానికైనా సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు వైఎస్ షర్మిల. తన ప్రతిపాదనలకు ఒప్పుకుంటేనే కాంగ్రెస్‌లో చేరాలన్న పట్టుదలతో ఆమె ఉన్నట్టు కనిపిస్తోంది. పాలేరు నుంచి పోటీచేస్తానని ఇప్పటికే ప్రకటించిన షర్మిల.. కాంగ్రెస్ పార్టీ ముందు కొన్ని ప్రతిపాదనలు పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. తన మద్దతుదారులకు కూడా షర్మిల కొన్ని సీట్లు అడుగుతున్నారన్న మాట వినిపిస్తోంది. అయితే కాంగ్రెస్‌లో షర్మిల చేరికని.. టీపీసీసీ చీఫ్ రేవంత్ వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు కొందరు కాంగ్రెస్ సీనియర్లు ఆమెకు వెల్‌కం చెబుతున్నారు. ఒకవేళ కాంగ్రెస్‌లో విలీనానికి అంగీకరించినా అసెంబ్లీకి షర్మిల పోటీపై మాత్రం ససేమిరా అంటున్నారట రేవంత్. అక్కడే మెలికపడిందని, అవసరమైతే షర్మిలను లోక్‌సభకు పోటీ చేయించడానికి, రాజ్యసభకు పంపడానికి కూడా కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నది ఇంటర్నల్ టాక్. టీ కాంగ్రెస్‌లో కొందరు సూచిస్తున్నట్లు ఏపీ పాలిటిక్స్‌పై షర్మిల ఆసక్తిగా లేరు. పార్టీ కేంద్రనాయకత్వంతో మాట్లాడుతున్న డీకేతో అదే విషయం చెప్పేశారట షర్మిల. పార్టీని రద్దు చేసి కాంగ్రెస్‌లో చేరడమా, లేదంటే కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టీపీని విలీనం చేయడమా అన్న రెండు ప్రతిపాదనలు కూడా షర్మిల ముందు ఉన్నాయంటున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్.. షర్మిల చేరిక పార్టీకి ఎంతోకొంత మేలు జరుగుతుందన్న అంచనాతో ఉంది. కానీ ఆమె డిమాండ్లు, టీపీసీసీ చీఫ్ అభ్యంతరాలతోనే.. ఉభయతారకంగా ఉండే నిర్ణయం విషయంలో ఆలస్యమవుతోంది. ఈలోపు నా దారి నాకుందన్న సంకేతాలిచ్చేందుకే మళ్లీ షర్మిల యాక్టివ్ అవుతున్నారన్నది కొందరి ఒపీనియన్. అసలే రాజన్నబిడ్డ.. అంతీజీగా రాజీపడుతుందా? చెప్పండి.

ఐదు సెగ్మెంట్లు...ఇవ్వాల్సిందే

పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు సెగ్మెంట్లు ఇవ్వాలన్న డిమాండును వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిల ఆ పార్టీ హైకమాండ్ ముందుంచిందా.. అలా అయితేనే విలీన ప్రక్రియకు సై చెతానని షర్మిల షరతు పెట్టిందా.. అంటే అవుననే అంటున్నారు ఇరు పార్టీల నేతలు. తన తండ్రి రాజశేఖర్ రెడ్డి కన్న కలలను నిజం చేయాలన్న ఉద్దేశంతో షర్మిల తెలంగాణాలో కొత్త పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఆమె సుదీర్ఘ పాదయాత్ర కూడా చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న షర్మిల మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ షర్మిలతో సంప్రదింపులు జరిపి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. భర్త అనిల్, పార్టీ ముఖ్యులతో సుదీర్ఘ మంతనాల అనంతరం షర్మిల వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసినట్టు అత్యంత విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు పలు దఫాలు ఢిల్లీ వెళ్లిన బ్రదర్ అనిల్ కుమార్ కాంగ్రెస్ పెద్దలతోనూ వరుస భేటీలు నిర్వహించి విలీన ప్రక్రియ, అసెంబ్లీ ఎన్నికల్లో తమ పాత్రపై చర్చినట్టు వార్తలొచ్చాయి. నాలుగు రోజుల క్రితం షర్మిల, అనిల్ హస్తిన వెళ్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్యులతో సమావేశమై విలీన ప్రక్రియ ముహుర్తాన్ని ఖరారు చేసుకున్నారని ప్రచారం జరిగింది. బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్లిన షర్మిల అంతకుముందు డీకే శివకుమార్ తో ప్రత్యేకంగా సమావేశమై సమాలోచనలు జరిపినట్టు సమాచారం. పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్న విషయాన్ని షర్మిల పార్టీ సీనియర్లతో సమావేశమై చెప్పి వారి అభిప్రాయాలను సేకరించినట్టు తెలుస్తోంది. వరుసగా రెండు రోజులపాటు ఆమె ఇక్కడి లోటస్ పాండ్ లోని పార్టీ కార్యాలయంలో నేతలను కలుస్తూ వారితో చర్చిస్తున్నారు. రెండు మూడు రోజుల్లో మరో దఫా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీ, మల్లిఖర్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ లతో సమావేశం కావాలని నిర్ణయించినట్టు సమాచారం. పార్టీ విలీనం తర్వాత జరగనున్న పరిణామాలను అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఇచ్చే సీట్ల విషయంలో స్పష్టతకు రావాలని భావిస్తున్నట్టు సమాచారంమరో నాలుగైదు నెలల్లో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో షర్మిల ఐదు అసెంబ్లీ స్థానాలను కోరే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే సీట్ల సర్దుబాటు విషయంలో ఎటూ తేల్చుకోలేని నిస్సహాయ స్థితిలో తెలంగాణ కొట్టు మిట్టాడుతోంది. తాజాగా షర్మిల ఎంట్రీ ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలపట్టుకుంటున్నట్టు సమాచారం. ఒక వైపు డీకే శివకుమార్ పట్టుబట్టి షర్మిల పార్టీని విలీనం చేసే దిశగా చర్యలు చెపట్టారని, ఇప్పుడు ఈ విషయంలో వెనక్కు తగ్గినా ప్రక్రియను వ్యతిరేకించినా వచ్చే ఎన్నికల్లో ఆయన మద్దతు ఉండదన్న ఆందోళన పీసీసీ నేతల్లో వ్యక్తమవుతున్నట్టు సమాచారం. షర్మిల కోరుతున్నట్టు ఐదు అసెంబ్లీ స్థానాలివ్వడానికి రాష్ట్ర కాంగ్రెస్ సిద్ధంగా లేదన్న సంకేతాలను పార్టీ ముఖ్యనేతలు డీకే శివకుమార్ కు పంపించినట్లు సమాచారం. ఖమ్మం జిల్లా పాలేరు, ఉమ్మడి వరంగల్ జిల్లా డోర్నకల్, ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి లేదా నకిరేకల్, సికింద్రాబాద్ స్థానాలను షర్మిల కోరుతున్నట్టు చెబుతున్నారు. పాలేరు నుంచి తాను పోటీ చేస్తానని షర్మిల ఇప్పటికే ప్రకటించడంతో పాటు అక్కడ పార్టీ కార్యాలయాన్ని, నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. షర్మిల అనుచరుడు ఏపూరు సోమన్న తుంగతుర్తి నుంచి పోటీకి సిద్ధమయ్యారు. మహబూబాబాద్ అసెంబ్లీ నుంచి సుజాతను బరిలో నిలిపే ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. ఐదు సీట్లు కోరుతున్న షర్మిలకు నచ్చజెప్పి రెండు స్థానాలను ఇవ్వాలన్న ప్రతిపాదన కాంగ్రెస్ పెద్దల్లో ఉన్నట్టు చెబుతున్నారు. అప్పటికీ ఆమె మరో సీటు కోసం పట్టుబడితే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్టు వినికిడి. ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్న షర్మిల అక్కడే పార్టీ పెద్దలను కలిసి అన్ని విషయాలు మాట్లాడుకోవాలని ప్రతిపాదించారని ఆమె సన్నిహిత నేతలు వివరించారు. ఏది ఏమైనా.. షర్మిలా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం మాత్రం ఖాయం.

## మహాత్ముల చిత్రపటాలు ఎక్కడ?



శంకరపట్నం ఆగస్టు 21 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటీవల అధికారుల బదిలీలు పదోన్నతులు చాలా సంభవించాయి. అందులో భాగంగానే రెవెన్యూ కార్యాలయంలో నెల వ్యవధిలో ఇద్దరు తహసిల్దార్లు బదిలీ కాగా ఇటీవల తాసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జోగినపల్లి అనుపమ తన కార్యాలయంలో పలు మార్పులు చేశారు. సిబ్బందికి ప్రత్యేకమైన స్థలాలలో వారిని మార్చి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేశారు. కానీ తన ఛాంబర్ లోని మహాత్ముల చిత్రపటాలను తొలగించగా మండలంలోని గాంధేయవాదులు అంబేద్కర్ వాదులు తీవ్ర పరిణామంగా పరిగణిస్తున్నారు. ఇప్పటికైనా తొలగించిన మహానుభావుల చిత్రపటాలను యధా స్థానంలో అమర్చి ఆ మహానుభావులకు తగిన గౌరవం కల్పించాల్సిందిగా వారు కోరుతున్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవటం సిగ్గుచేటు..: డా గోదా జాన్ పాల్ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు



ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో ఎస్సీ మాల కులానికి చెందిన మాలలు ఈదేశ రాజ్యాంగ నిర్మాత, కోట్లాది ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సర్పంచ్ ఎంపీపీ గ్రామ పెద్దలు సహకారంతో పంచాయతీ స్తలములో దిమ్మె ఏర్పాటు చేసుకొనిచుండగా ఆ స్థలం పక్కనే ఉన్న బిసి కులానికి చెందిన బత్తుల లక్ష్మి, బత్తుల అమర్ మధిర వెంకటేశ్వర రెడ్డి ,రెండెద్దుల వెంకటేశ్వర్ రెడ్డి, అడ్డుపడి మాలల విగ్రహాన్ని మాలపల్లి లో ఏర్పాటు చేసుకోవాలని ఆ విగ్రహం మా ఇళ్ళ దగ్గర ఉంటే అరిష్టమని మాలలను, ఈదేశా రాజ్యాంగ నిర్మాతను అవమానించి అవహేళన చేసిన వ్యక్తులు పై చర్యలు తీసుకోవాలని విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని గతంలో జిల్లా కలెక్టర్ వారికి అర్జీ పెట్టగా స్థల పరిశీలనకై పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు ,తాసిల్దారు కొంతమంది ప్రభుత్వ అధికారులతో చాగంటి వారి పాలెం వచ్చి పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు ఆయనప్పటికీ సమస్య పరిష్కారం కాక ఈరోజు స్పందనలో జాయింట్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా దర్శి లో దళితులు అగ్రవర్ణాల అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని వారి అక్కను అతికిరాతకంగా కత్తులతో దాడి చేసి వివస్త్రను చేసి అది చాలక పెట్రోల్ పోసి తగలబెట్టే ప్రయత్నం చేస్తూ ఉంటే మరోపక్క చిత్తూరు జిల్లా లో దళితులు ఆలయ ప్రవేశం కావాలని ఆలయంలో కి వెళతారని వెళ్లకుండా తాళాలు వేసి అడ్డుకుంటున్నారని మరో సంబంధం లేని కేసులలో రాజమహేంద్రవరంలో ఒక ఎస్సై దళితుడైన వెంకటప్రసాద్ ను స్టేషన్ లో కొట్టి నానా ఇబ్బందులు పెడితే దప్పికతో మంచి నీళ్లు కావాలని అడిగిన ఆ యువకుడుకు మూత్రం పోస్తానని తీవ్ర ఇబ్బందులు గురి చేసిన రక్షకభటులు ఇలా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజన ముస్లిం మైనారిటీలపై కులం పేరిట మతం పేరిట నిరంతరం దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని ఇదే తరహాలో వారికి హక్కులు కల్పించిన అంబేద్కర్ గారి విగ్రహాలను కూడా అడ్డుకుంటున్నారని ఈ విషయంలో చాగంటి వారి పాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే అరిష్టమని నిసిగ్గుగా మాట్లాడుతున్న పై వ్యక్తులపై చర్యలు తీసుకొని అక్కడ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని కోరారు .... స్పందనలో జాయింట్ కలెక్టర్ ని కలిసిన వారిలో జాస్త నాగమల్లేశ్వరరావు, రుద్రపాటి చెన్నకేశవులు , గుమ్మడి ఆనందరావు తదితరులు ఉన్నారు ...

## ఏఐ కేంద్రంగా తెలంగాణ

హైదరాబాద్, ఆగస్టు 19, :ఈ మధ్య కాలంలో ఎక్కడ విన్నా టెక్నాలజీ పరంగా వినిపిస్తున్న పేరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. చదువుతో, టక్నాలజీతో సంబంధం లేకుండా అందరూ చెబుతున్న పదం ఏఐ. అందుకే ప్రభుత్వాలు సైతం దీనిపై ప్రత్యేకంగా శ్రద్ధ పెడుతున్నాయి. ప్రత్యేకంగా ఓ కరికులమ్ రూపొందించేందుకు ఏర్పాటు చేస్తున్నాయి. తెలంగాణ ఏఐ మిషన్, నాస్కామ్ సంయుక్తంగా ఈ ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్‌పై ఓ రిపోర్టు తయారు చేసింది. ఇందులో చాలా ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి తీసుకొచ్చింది. భవిష్యత్ మొత్త ఏఐతోనే ముడిపడి ఉందని ప్రభుత్వం కూడా ఆ దిశగానే చర్యలు చేపడుతుందని ఆ రిపోర్టు సారాంశం. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగానే ప్రభుత్వ పాలసీలు మారుస్తున్నట్టు చెప్పుకొచ్చింది. మరో రెండేళ్లలో ఏఐ ఆధారంగా చేసుకొని లక్షన్నర ఉద్యోగాలు రాబోతున్నాయని అంచనా వేసిందీ రిపోర్టు. ఇది ఇంకా పెరగబోతోందని కూడా చెప్పుకొచ్చింది. అందుకే ఆ మార్పులకు అనుగుణంగా యువతను సిద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఏఐ ఆధారిత కోర్సులపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు చెబుతోంది. లక్ష మందిని మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తయారు చేయబోతున్నట్టు వెల్లడించింది. ప్రభుత్వం చేపట్టే శిక్షణ కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు, ఏఐ స్టార్టప్ సంస్థలు సహాయం చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఏఐకి తెలంగాణ అంతర్జాతీయ కేంద్రంగా మారుబోతుందని అభిప్రాయపడింది. వివిధ కాలేజీల్లో ఈ టైప్ కోర్సులు ప్రవేశ పెట్టారని... వాటికి మంచి డిమాండ్ ఉందని భవిష్యత్‌లో మరింతగా పురోభివృద్ధి చెందుతాయని అంచనా వేస్తోంది. ఆధునిక టెక్నాలజీపై జరుగుతున్న పరిశోధనల్లో తెలంగాణ యూనివర్శిటీలు టాప్‌లో ఉంటున్నాయని... ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వెయ్యి యూనివర్సిటీల్లో స్థానం సంపాదించాయన్నారు. ఏఐ ఆధారిత పరిశోధన పత్రాల్లో తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో వార్షిక వృద్ధిరేటు 31 శాతం ఉందని ప్రభుత్వం గుర్తు చేసింది. గత పదేళ్లలో ఏఐపై 1774 పరిశోధన పత్రాలు వెలువడితే అందులో ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ నుంచి 177, ఐఐటీ నుంచి 65 పత్రాలు ఉన్నాయని తెలిపింది. ఏఐ ఆధారిత పరిశోధనల్లో ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ దేశంలో నంబరు వన్‌గా ఉందన్నారు. ఈ వృద్ధి వేగాన్ని మరింత పెంచేందుకు చేపట్టాల్సిన కార్యచరణపై కూడా స్టడీ రిపోర్టు కొన్ని సూచనలు చేసింది. ఐటీ సంస్థల్లోని పేరున్న వారితో ఓ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలని తెలిపింది. స్టార్టప్‌లు ఏర్పాటుకు ఏం చేయాలి, మార్కెటింగ్‌లో ఎలాంటి మెలకువలు పాటించాలి...పన్నులు, నిధుల సమీకరణ, కొనుగోలు, అమ్మకాలపై అవగాహన కల్పించాలన్నారు.ఏఐ పరిశోధన సంస్థలు, స్టార్టప్‌లతో ఓ వేదిక రూపొందించాలి. వీళ్లందరినీ ఒక గొడుగు కిందకు తీసుకొచ్చి ఏఐ ఆధారిత స్టార్టప్ ప్రాజెక్టులు వచ్చే సిచ్యుయేషన్ క్రియేట్ చేయాలంది. వీళ్ల మధ్య పోటీలు పెట్టాలి. మంచి ఆలోచనలు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అవి పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా ప్రయత్నించాలని పేర్కొంది.

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య యాదాద్రి వార్

నల్గొండ, ఆగస్టు 19, :విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ను నిర్మిస్తోంది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ఝఖూ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది. అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ దేశంలోనే అతిపెద్ద థర్మల్ పవర్ ప్లాంటుగా మారనుందిఈ ప్లాంటు నిర్మాణంలో కీలకమైన 5 బొగ్గు ఆధారిత బాయిలర్ల పనులు శర వేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను సీఎం కేసీఆర్ పర్యవేక్షణలో శరవేగంగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్‌పాండ్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుంచి నీటిని తరలిస్తారు. ఇందుకోసం చేపట్టిన 22 కిలోమీటర్ల మేర పైపులైన్, రిజర్వాయర్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. అక్టోబర్ నాటికి రెండు యూనిట్ల పనులు పూర్తి చేసి విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించేలా అధికారులు సిద్ధం చేశారు. మిగిలిన మూడు యూనిట్లకు సంబంధించిన పనులు 70 శాతానికి పైగా పూర్తి చేశారు. ఝఖూకు పర్యావరణ అనుమతి ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో ముంబయికి చెందిన కన్సర్వేషన్ యాక్షన్ ట్రస్ట్, విశాఖకు చెందిన సమత అనే స్వచ్ఛంద సంస్థలు కేసు వేశాయి. దీంతో ఎన్జీటీ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తికి అనుమతిని నిరాకరించింది. కేవలం సివిల్ పనులు కొనసాగించడానికి అనుమతించింది. యాదాద్రి ప్లాంటు నిర్మాణంపై విచారణ జరిపిన ఎన్జీటీ.. ప్లాంట్ వల్ల ఆ ప్రాంతంలో ఉత్పన్నమయ్యే పర్యావరణ సమస్యలు దాని ప్రభావంపై అధ్యయనం చేసేందుకు టీఓఆర్ జారీ చేయాలని గత అక్టోబర్ లో కేంద్ర పర్యావరణ శాఖను ఆదేశించింది. అయితే ఇప్పటి వరకు టీఓఆర్ జారీ చేయలేదు.34 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు ఇప్పటికే 20 వేల కోట్లకు పైగా వెచ్చించామని జెన్కో అధికారులు చెబుతున్నారు. పర్యావరణ అనుమతుల కోసం టిఓఆర్ ను జారీ చేయాలని ఇప్పటికే కేంద్ర పర్యావరణ శాఖకు 5 లేఖలు రాశామని జెన్కో అధికారులు చెబుతున్నారు. ప్లాంట్ రెండవ దశ పర్యావరణ అనుమతి కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను మరోసారి ఆశ్రయించాలని జెన్కో నిర్ణయించింది.టిఓఆర్ జారీపై కేంద్ర పర్యావరణ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం మండి పడుతోంది. రాష్ట్ర విద్యుత్ రంగానికి వెన్నెముక లాంటి యాదాద్రి విద్యుత్ కేంద్రానికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేయకుండా జాప్యం చేస్తే.. తెలంగాణకే కాదు మొత్తం దేశానికి నష్టమని విద్యుత్ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. అన్ని చట్టాలకు లోబడి ఈ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా పూర్తి చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.

## కేసీఆర్ స్వయంగా.. తన ఓటమిని ఒప్పుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ 50 ఏళ్లలో ఏం చేసిందో.. ఏం చేయలేదో దీనిపై చర్చకి సీఎం కేసీఆర్ సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తన తల్లితండ్రుల పేర్లు తప్పా మిగితావన్నీ అబద్ధాలే చెప్తారన్నారు. 'కేసీఆర్ తన భవన్ గోడలపై రాసుకో... కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. నాలుగువేల పెన్షన్ ఇస్తాం.. కాంగ్రెస్ అంతా షబ్బీర్ అలీకి అండగా ఉండి కేసీఆర్ పని పడుతాం' అని అన్నారు. ఏ పెద్ద ఒప్పందం జరిగినా... పది రోజులకు మంత్రి కేటీఆర్ విదేశాలకు వెళ్తారని.. ప్రజలు నీళ్లలో మునిగి చనిపోయారు.. కేటీఆర్ వాళ్ళ దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ చేసిన సవాలును స్వీకరిస్తున్నామన్నారు. 119 అభ్యర్థులతో పైసలు, మందు పంచమని ఓట్టు వేపిస్తా, మీరు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. యాదాద్రికి రమ్మంటారా?.. నాంపల్లి దర్గాకి రమ్మంటారా?.. మెదక్ చర్చికి వెళ్దామా? అమరవీరుల స్థూపం దగ్గర ప్రమాణం చేయమన్నా మేం సిద్ధమే అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 'అసౌకర్యానికి గురౌతున్న బాటసారులు' వార్తకు స్పందన



హైదరాబాద్ 21 ఆగస్టు ప్రజాపాలన: అనే శీర్షికతో ఆగస్టు 6 వ తేదీన ప్రజాపాలనలో ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు.రోడ్డు మీద మురికి నీరు నిలవడంతో బాటసారులు అసౌకర్యానికి గురౌతున్నారు. కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు కాలనీ ఫేజ్ 1 స్ట్రీట్ నెంబర్ 5 లో జీ డెంటల్ హాస్పిటల్ పక్కన గల రోడ్డు మీద మురికి నీరు నిలవడంతో బాటసారులకు రాక పోకలకు ఇబ్బందిగా ఉంటుందని పక్కనుండి వాహనాలు పోయినప్పుడు నీటి గుంటలోని మురికి నీరు కాలినడకన వెళ్లే వారిపై పడుతుందని పలువురు వినియోగ దారులు అన్నారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మురికి నీరు నిలవకుండా సిమెంట్ రోడ్డు వేయడానికి పనులు ప్రారంభించారు. ప్రజాపాలన పత్రిక కథనానికి స్పందించిన జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులకు పలువురు కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు ఫేజ్ -1 కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా పక్కన కోచింగ్ రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థినీలు మరియు జీ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యం జిహెచ్ఎంసి అధికారులకు మరియు ప్రజాపాలన పత్రికా యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఓటర్ వారోత్సవాలలో వృద్ధ ఓటర్లను సన్మానించిన ఎమ్మార్వో



శంకరపట్నం ఆగస్టు 21 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ వారోత్సవాలలో భాగంగా సోమవారము మండల రెవెన్యూ అధికారి జోగినపల్లి అనుపమ తన కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వృద్ధ ఓటర్లను శాలువాతో సత్కరించారు. ఎన్నికలలో అత్యధిక సార్లు ఓటు వేసి ఓటు ప్రాముఖ్యతను చాటుకున్న వృద్ధ ఓటర్లను సన్మానించి ప్రశంసించారు. భావితరాలకు స్ఫూర్తిగా ఓటు ప్రాధాన్యతను తెలిసేలా యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలియజేశారు.

## మధిర సీటు కమల్ రాజుకు కల్పించడంతో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు



బోనకల్ ,ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి: మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు అవకాశం కల్పించడంతో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నందు బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడంలో తమ వంతు కృషి చేస్తామని, మధిర నియోజకవర్గం నుండి లింగాల కమల్ రాజును గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేపిస్తామని, నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, కనుక మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇస్తామని వారు తెలిపారు. అభివృద్ధి అనేది ఏ నియోజకవర్గంలో లేని విధంగా జరగాలన్న మధిర అసెంబ్లీ స్థానం నుంచి కమల్ రాజు అన్న గెలవాలని, దానికి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించి లింగాల కమల్ రాజును అసెంబ్లీకి పంపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మధిర అసెంబ్లీ సీటును లింగాల కమల్ రాజుకు కల్పించినందుకు బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సీఎం కేసీఆర్ కు మండల పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పిటిసి నాగేశ్వర్ రావు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజా పాలన ,ప్రతినిధి) : సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవ లక్ష్మి కిటికెట్ ప్రకటించిన సందర్భం గా సోమవారం జిల్లా కేంద్రంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, పలువురు కార్యకర్తలు అభిమానులు,పాల్గొన్నారు.

## మధిర అభ్యర్థి లింగాల కమల్ రాజ్ టిఆర్ఎస్ పార్టీ సంబరాలు



ఎర్రుపాలెం ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధిఐదు సంవత్సరాల నుంచి ప్రజల ఆశాజ్యోతి గా ప్రజల్లో ఉంటూ ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని పార్టీసేవకు అంకితమైన లింగాల కమల్ రాజుకు మదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన కేసీఆర్ కు నియోజకవర్గ ప్రజలు మరియు ఎర్రుపాలెంటిఆర్ఎస్ మండల్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ దేవరకొండ శిరీష స్థానిక సర్పంచి మొగిలి అప్పారావు వైస్ ఎంపీపీ రామకోటయ్య యువజన విభాగం అధ్యక్షులు సాంబశివరావు మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, పెద్ద గోపారం ఎంపీటీసీ సగ్గుర్తికిషోర్ బాబు,ఆవుల ముత్తయ్య, తెల్లపాలెం సర్పంచ్ పేరుగురామకృష్ణ, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసరావు, హుస్సేన్, సర్పంచులు, ఎంపీటీసీలు, దేవాలయ కమిటీ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు మదు పువ్వాడ అజయ్ కుమార్కి నామా నాగేశ్వరరావుకి ,పార్థసారథి రెడ్డికి ,అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరు కలిసి అభినందనలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు

# వయోవృద్ధుల సంరక్షణ వారసుల బాధ్యతే



మధిర ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో, తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి వారసులే వహించాలని ఈ విషయంలో ఎవరికైనా సమస్య ఉంటే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో గారికి దరఖాస్తు చేసుకోవాలని మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా మధిర విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఈరోజు జరిగిన సమావేశంలో సూచించారు.ఆస్తులు పిల్లల పేరాసేటప్పుడు తమ పోషణ బాధ్యత వహించితేనే పిల్లలకు ఆస్తి పై హక్కు ఉంటుందని నిబంధన తప్పక విధించాలని తెలిపారు. ఆట్లు కానీ ఎడల సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉన్నదని తగు జాగ్రత్తలు గైకొనాలని సూచించారు. మండల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ సీనియర్ సిటిజన్ కాన్ఫెడరెషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు పాల్గొని వయోవృద్ధుల, తల్లిదండ్రుల సంరక్షణ చట్టం 2007ను సెక్షన్ల వారీగా వివరించారు. హాజరైన వయోవృద్ధుల సందేహాలను తీర్చారు. ఈ కార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాదు, అబ్రహం, ఇరుకుల్ల లక్ష్మీనరసింహారావు, సముద్రాల లక్ష్మీపతిరావు, కే ప్రభాకర్ రావు, లిహ్యూమన్ రైట్స్ ఫౌండేషన్లి సంస్థ బాధ్యులు కుంచం కృష్ణారావు, కోట వెంకట్, పెన్షనర్స్ సంఘ సభ్యులు వయో వృద్ధులు పాల్గొన్నారు.

## రహదారిని పరిశీలించిన నారపోగు దీప్తి..



తల్లాడ (పెనుబల్లి), ఆగస్టు 21 (ప్రజా పాలన న్యూస్): పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామం నుంచి చోడవరం వెళ్లే రహదారిని సోమవారం దళిత సంక్షేమ సంఘం ఎమ్మెల్యే అభ్యర్థి నారపోగు దీప్తి పరిశీలించారు. ఈ రోడ్డు వైపు ఆమె ప్రయాణం చేస్తూ ఈ రోడ్డు చాలా దారుణంగా ఉంది. దాదాపు నాలుగు కిలోమీటర్ల రహదారి ఇది ఇప్పటి కూడా తారు రోడ్డు వేయలేని పరిస్థితి అభివృద్ధి అభివృద్ధిని చెప్పుకునే నాయకులు ఈ రోడ్లను చూసి సిగ్గుపడండి మోకా లోతు గుంతలతో ఈ రోడ్డు ఉంది. నిత్యం మీ రోడ్డు వెంట అనేక వాహనాలు తిరిగే రోడ్డు అయినా దీన్ని పట్టించుకునే నాధుడు లేరు. రాబోయే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే ముఖ్యంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి మట్టి రోడ్లు సైతం తారు రోడ్లు చేస్తానని ఏమి సందర్భంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవ గౌడ్, దళిత సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోమ్ము విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనంపల్లి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు: రాష్ట్ర చేనేత అభివృద్ధి చైర్మన్ చింతప్రభాకర్



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రాష్ట్ర మంత్రి హరీష్ రావు పై అవాకులు, చెవాకులు మాట్లాడడం సరికాదని ఆయన ఒళ్ళు, నాలుక దగ్గర పెట్టుకుని మాట్లాడాలని బాగుంటుందని చేనేత అభివృద్ధి చైర్మన్ చింతప్రభాకర్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని చింతప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న చింతప్రభాకర్, ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, మాణిక్ రావు మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి తిరిగి ఎమ్మెల్యే సీటు కేటాయించినదుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మైనంపల్లి హన్మంతరావు రౌడిఇజాన్ని ప్రదర్శించడం సరికాదన్నారు. ఆయనకు పార్టీ, రాజకీయ క్రమశిక్షణలు తెలియవన్నారు. ఆయన వ్యవహార శైలిని ప్రజలు సహించరని అన్నారు. మంత్రి హరీష్ రావు నిరంతర శ్రామికుడు, ప్రజలు నిండు మనసుతో ఎక్కడాలేని విధంగా ఆయనను భారీ మెజారిటీతో ఆశీర్వదించారని గుర్తు చేశారు. రేపు జరగబోయే ఎన్నికల్లో విజయం సాధించి కేసీఆర్ తిరిగి మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని చింతప్రభాకర్ తెలిపారు. మైనంపల్లి పద్దతి మార్చుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి వ్యవశారశైలిని సహించదని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ హితవుపలికారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసినంత మాత్రాన ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని ఆశించడం సరికాదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, నాయకులు జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సీట్ల కేటాయింపులో "బీసీ లకు మొండి చేయి"

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సీట్ల కేటాయింపులో "బీసీలకు మొండి చేయి"చూయించిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలను పక్కకు పెట్టి, 10 శాతం ఉన్న రెడ్డి, రావు, అగ్రవర్ణాలకు 50 శాతం సీటు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి కాదని, భారతీయ రెడ్డి రావుల సమితి అని అన్నారు. నేడు విడుదల చేసిన లిస్ట్ ని రద్దు చేసి కొత్తగా 70 సీట్లు బీసీలని కేటాయిస్తూ నూతన జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీలందరిని ఏకం చేసి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాది సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోసే శంకర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మారుతి, సర్పంచ్ సోమేశ్వర్, నారాయణ, గౌరయ్య మొండి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో లక్కీ డ్రా ద్వారా 27 వైన్ షాపుల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో లక్కీ డ్రా ద్వారా 27 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి తో కలిసి సోమవారం దరఖాస్తుదారుల సమక్షంలో వైన్ షాపుల కేటాయింపు కొరకు లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 32 వైన్ షాపులకు గాను 27 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని, కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాన్, ఆప్కారి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

**మంగళవారం 22, ఆగష్టు 2023**

# అవినీతిపరులతో న్యాయం అనాథ!

సమాజంలో శాంతి ఉండాలంటే ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉండాలి. న్యాయ వ్యవస్థపై నమ్మకం పెరగాలంటే న్యాయమూర్తులు నీతి నిజాయితీలకు కట్టుబడి ఉండాలి. ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు పదవిని స్వీకరించే సమయంలో 'మేం ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, రాగద్వేషాలు లేకుండా, భయం పక్షపాతం లేకుండా తీర్పులు చెప్తాం' అని ప్రమాణం చేస్తారు. కానీ ఆ ప్రమాణానికి ఆచరణలో విలువ ఇచ్చే న్యాయమూర్తులు తగ్గుతున్నారేమో అనిపిస్తోంది. ఇటీవలే సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన జస్టిస్ అబ్దుల్ నజీర్ గారిని పదవీ విరమణ చేసిన 40 రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా రాష్ట్రపతి నియమించారు. ఈయన 2019లో సుప్రీంకోర్టు విలువరించిన అయోధ్య రామ మందిర కేసులో తీర్పు చెప్పిన ఐదుగురు జడ్జిల బెంచిలో ఒకరు. ఆ కేసులో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ వైఖరికి అనుకూలంగా ఇచ్చిన తీర్పుకు ప్రతిఫలంగానే ఇప్పుడు ఆయనకు గవర్నర్ పదవి ఇచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. ఇదే కేసులో ప్రభుత్వ పక్షానికి అనుకూలమైన తీర్పు చెప్పిన అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గోగయ్‌ను ఆయన పదవీ విరమణ చేసిన నాలుగు నెలలలోపే కేంద్రంలోని అధికార పార్టీ రాజ్యసభ సభ్యుడిని చేసింది. అదే కేసులో తీర్పు చెప్పిన మరో జడ్జి జస్టిస్ ఎస్.ఎ.బాబ్డే ఆ తర్వాత మహారాష్ట్ర నేషనల్ యూనివర్సిటీ ముంబై, నాగపూర్ యూనివర్సిటీలకు వైస్ చాన్సలరుగా నియమితులయ్యారు. అదేవిధంగా జులై 2021లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన జస్టిస్ అశోక్ భూషణ్ నాలుగు నెలల లోపే నేషనల్ కంపెనీ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబరుగా నియమితులయ్యారు. గతంలోనూ ఇటువంటి ఆరోపణలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. 1984 సిక్కుల ఊచకోత కేసులో ఎంక్వయిరీ కమిషన్ చైర్మనుగా వ్యవహరించిన జస్టిస్ రంగనాథ్ మిశ్రా అధికార పక్షానికి అనుకూలంగా నివేదిక ఇచ్చాడని, అందుకు ప్రతిఫలంగానే ఆయనను రాజ్యసభ సభ్యునిగా నియమించారని ఆరోపణలు ఉన్నాయి. షాబుద్దీన్ ఎన్‌కౌంటరు కేసులో జస్టిస్ సదాశివమ్ అమిత్ షాకు అనుకూలంగా తీర్పు చెప్పినందున ఆయనను కేరళ గవర్నరుగా నియమించారనే ఆరోపణ ఉంది. నేడు శాసన, కార్యవర్గ విభాగాలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిపోయింది. ఎన్నికల్లో బాగా డబ్బు ఖర్చు పెట్టగలిగిన పార్టీలు, అభ్యర్థులు మాత్రమే గెలవగలుగుతున్నారనేది కఠోర సత్యం. ఎన్నికైన పార్లమెంటు శాసన సభ్యులలో దాదాపు 40శాతం మంది మీద క్రిమినల్ కేసులు ఉన్నాయనేది మరో వాస్తవం. అలాగే కార్యనిర్వాహక వర్గంలోని ఉన్నతాధికారులు రాజకీయ నాయకుల చెప్పుచేతల్లో నడుస్తున్నారనేది జన వాక్యం. ఇక మిగిలినది న్యాయవ్యవస్థ. ఎక్కడ న్యాయం లభించకపోయినా న్యాయస్థానం తలుపులు తడితే న్యాయం జరుగుతుందని ఎంతోమంది ప్రజలు ఇంకా నమ్ముతున్నారు. ఆ వ్యవస్థ కూడా అవినీతి పంకిలం పాలైతే ఇక ప్రజాస్వామ్యానికి విలువే లేకుండా పోతుంది. న్యాయం అమ్ముడుపోయే వస్తువు కావడం అంతటి హీనస్థితి మరొకటి లేదు. నిజానికి న్యాయమూర్తులు పదవీ విరమణ చేసిన తర్వాత వారికి న్యాయ సంబంధమైన పదవులు ఎన్నో ఉంటాయి. లోక్‌పాల్, లా కమిషన్ చైర్మన్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, నేషనల్ కన్స్యూమర్ ఫోరం, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ట్రిబ్యునల్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, జాతీయ మానవ హక్కుల కమిషన్, అదే విధంగా రాష్ట్ర స్థాయిలో లోకాయుక్త కన్స్యూమర్ ఫోరం, మానవ హక్కుల కమిషన్ లాంటివి ఉంటాయి. ఇటువంటి పదవులలో కొన్నింటిని ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు లేదా ఆయా రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తులు పంపిన పేర్ల నుంచి నియమిస్తారు. కొన్ని పదవులను ప్రభుత్వాలే భర్తీ చేస్తాయి. న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తులు పేర్లు పంపినప్పటికీ అంతిమ నిర్ణయం ప్రభుత్వానిదే. ఇటువంటి పదవులు అన్నిట్లోనూ ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన గల కమిటీ నిర్ణయమే అంతిమ నిర్ణయంగా ఉండాలి. అయితే ఈ కమిటీల్లో ప్రభుత్వం వైపు నుంచి ఒకరిద్దరు సభ్యులుగా ఉండవచ్చు. మెజారిటీ న్యాయమూర్తులదే ఉండాలి. అంటే ప్రధాన న్యాయమూర్తి సూచనలను పక్కనపెట్టే హక్కు ఇటువంటి పదవులను భర్తీ చేయడంలో ప్రభుత్వానికి ఉండకూడదు. న్యాయమూర్తిగా నాకున్న చిన్న అనుభవంలో ఎంతో మంది సీనియర్ న్యాయమూర్తులను చూశాను జస్టిస్ పి. వెంకట్రామరెడ్డి, జస్టిస్ సయ్యద్ షా ముహమ్మద్ ఖాదిరి, జస్టిస్ సింఘ్వీ, జస్టిస్ మదన్ లోకూర్, జస్టిస్ ఎ. లక్ష్మణరావు, జస్టిస్ కళ్యాణ్ సేన్ గుప్తా, జస్టిస్ పర్వతరావు లాంటి ఎంతోమంది న్యాయమూర్తులు గొప్ప పేరు తెచ్చుకున్నారు. వారు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు వారి కోసం టిఫిన్, భోజనాలు మొదలైనవి తెప్పించినప్పుడు వాటికి అయిన ఖర్చు డబ్బులు వెంటనే వారు చెల్లించేవారు. నేను ప్రకాశం జిల్లా జడ్జిగా ఒంగోలులో పనిచేస్తున్నప్పుడు ఒకసారి జస్టిస్ సింఘ్వీ అక్కడికి వచ్చారు. ఆయనకు డ్రై ఫ్రూట్స్, టిఫిన్ ఏర్పాటు చేశాం. ఆయన వెంటనే 'ఇది ఎలా తెచ్చారు' అని అడిగారు. నేను పది నిమిషాల సమయం అడిగి వాటిని కొన్న బిల్లులు తెచ్చి చూపాను. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో ఇటువంటి ఖర్చుల కోసం కోర్టు సిబ్బంది, న్యాయవాదుల వద్ద డబ్బులు తీసుకుంటారు. అందుకే జస్టిస్ సింఘ్వీ ఇవి ఎలా తెచ్చారని నన్ను అడిగారు. అలాంటి న్యాయమూర్తులు ఉంటే మిగతా న్యాయమూర్తులకు ఆదర్శవంతులు అవుతారు. సాధారణంగా ఒక జడ్జి ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ కాగానే అతను ఎటువంటి వ్యక్తి అనేది న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అంచనా వేస్తారు. అతనికి ఏర్పాటు చేసిన టిఫిన్‌కు, భోజనాలకు, గెస్ట్ హౌసుకు అతనే డబ్బులు చెల్లిస్తున్నాడా లేదా అని గమనిస్తారు. జడ్జి గారికి కొంతమంది మామిడిపళ్ళ గంపలు మొదలైనవి పంపుతారు. పోలీసులు ప్రయాణానికి వాహనాలు ఏర్పాటు చేస్తారు. డబ్బులు ఇస్తున్నారా, ఇవ్వడం లేదా అని గమనిస్తారు. కొంతమంది జడ్జిలు సతీసమేతంగా గుడులకు గోపురాలకు వెళ్ళినప్పుడు వారి భార్యలకు పట్టుచీరలు మొదలైనవి బహుకరిస్తారు. ఈ సందర్భాల్లో అడుగడుగునా జడ్జీల ప్రవర్తన ఎలా ఉందన్నది అందరూ పరిశీలిస్తుంటారు. వీటిని బట్టే ఆ జడ్జీ నిజాయితీ కలవాడా, లేక ప్రలోభాలకు లొంగేవాడా అన్నది అంచనా వేస్తారు. నిజాయితీగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరు. పైన ప్రస్తావించిన సందర్భాలను గమనించినట్లయితే ఇటీవల చాలామంది జడ్జీలు ప్రలోభాలకు లొంగుతున్నట్లు కనబడుతున్నది. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన మూడు వ్యవస్థలలో ప్రజలు ఇంకా విశ్వసిస్తున్న ఒకేఒక్క న్యాయ వ్యవస్థకు న్యాయమూర్తులే ప్రాణం. వారు కూడా ప్రలోభాలకు లొంగితే ఇక ప్రజాస్వామ్యమే ప్రమాదంలో పడుతుంది.

# నినాదంగానే మిగిలిన "సామాజిక న్యాయం"




సమాజంలో చట్టపరంగ వివక్షలు లేకుండా అందరికీ సమన్యాయం సమానహక్కులు బాధ్యతలు సమాన గౌరవం జరగాలనే లక్ష్యంతో సామాజిక న్యాయాన్ని భారత రాజ్యాంగంలో చేర్చారు. ప్రజలహక్కుల రక్షణ సామాజిక న్యాయం'కల్పన కోసం దోపిడీ ' పేదరికం సామాజిక ఆర్థిక అసమానతలు'ప్రాంతీయ అసమానతలు ఆకలిచావులు అల్పపౌస్టి కాహారం నిరుద్యోగ'సమస్య పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గణనీయమైన కృషి చేస్తున్నాయి. వివక్షత లేని సమాజం కోసం విలువలు 'స్వేచ్ఛ వ్యక్తిగౌరవం'భద్రత ప్రాథమిక హక్కుల రక్షణ మహిళా హక్కుల రక్షణ మానవ హక్కుల రక్షణ బాలల హక్కుల రక్షణ అమలులో వివక్షత నిర్లక్ష్యం లేకుండ అందరికీ సామాజిక న్యాయం అందుబాటులో ఉండేట్లు చూడడం ప్రభుత్వాల బాధ్యత. ప్రభుత్వం అవకాశాలు అందరికీ సమంగా వర్తింప జేయడం ప్రగతి అభివృద్ధి కొరకు జరిగే కృషిలో పేదవర్గాలను భాగస్వాములను చేస్తూ సంతులిత ఆర్థిక పంపిణీ ద్వారా పంపిణీ న్యాయం చేకూర్చి పేదల జీవనప్రమాణాలు కొనుగోలుశక్తిని పెంచే ఉత్పాదకతకు ప్రాధాన్యత ఇచ్చే ప్రజోపయోగ పథకాలు అమలు చేస్తున్నాయి. .

### శాంతి సామరస్యం భద్రత

సమాజములో విభిన్న సామాజిక వర్గాల మధ్య శాంతి భద్రతలు రక్షణ కల్పిస్తూ సంఘిబావం సామరస్యం సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. దేశంలో వివిధ కులాలు సామాజిక వర్గాల మధ్య సమరసత సౌభ్రాతృత్వం నెలకొల్పడం. మెరుగైన మానవ సంబంధాలతో మానవ హక్కుల రక్షణ ప్రాథమిక స్వేచ్ఛలకు రక్షణ గౌరవం ఇనుమడింప చెయ్యాలి.

### సమాజ వనరులు అందరివి

సమాజంలోని వనరులు అందరివి వనరులపై కొందరికి ఆధిపత్యం ఉండ కూడదు. దేశవ్యాప్తంగా స్త్రీ పురుష లింగ వివక్ష చూపకుండా అన్ని వయస్సుల వారికి సమాన అవకాశాలతో పాటు సామాజిక న్యాయం అందించాలి. లింగ సమానత్వం ప్రజల హక్కుల రక్షణ వలస వచ్చిన వారి హక్కుల రక్షణ'భద్రతకు భరోస ఇవ్వాలి. '

లిప్రభుత్వం పీడన దోపిడీ అరికట్టాలిలి ప్రభుత్వం సామాజిక న్యాయ కల్పన ద్వార ప్రాంతీయ సాంస్కృతిక పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న అవరోధాలను తొలగించాలి .హరిజనగిరిజన'బి 'సి 'మహిళా యువజన. మైనారిటీ వర్గాల మీద జరుగుతున్న పీడన దోపిడిని అరికట్టాలి. నిరుద్యోగం ఆర్థిక అసమానతలు పేదరికం ఆకలి చావులు అల్పపౌష్ఠికాహారం సమస్యలు పరిష్కరించాలి. సంపూర్ణ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. వ్యక్తిగౌరవంసామాజికం న్యాయం సిద్ధించాలంటే సమాజంలో అన్ని సామాజిక వర్గాలకు వనరులు ఆదాయ పంపిణీ సక్రమంగా జరుగాలిద్ధానిక సంస్థల్లో మహిల రిజర్వేషన్ బాలకార్మిక వ్యవస్థ రద్దు"భేటీ బచావో భేటీ పడావో పథకం పేధవర్గాలకు అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వరంగం. విస్తరించాలిలి. రావణా సౌకర్యాలు మెరుగు పరచాలి. సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రభుత్వ గ్రాంటులతో. నడుస్తున్న ప్రైవేట్ రంగ సంస్థల్లో రిజర్వేషన్స్ అమలు చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలి ప్రభుత్వరంగలో సామాజిక ప్రయోజనకర పెట్టుబడులు పెరగాలి. దళితులకు పీడిత వర్గాలకు ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించాలి. విద్య వైద్యం ఆరోగ్యం గృహవసతి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పేదరిక నిర్మూలనకు ప్రత్యేక అభివృధి వ్యూహాలను అమలు చేయాలి

### రిజర్వేషన్లు అమలు

హరిజన గిరిజన బలహీనవర్గాల మీద జరిగే అత్యాచారాలను అరికట్టాలి. పౌరహక్కులు రక్షించబడాలి. ఎస్సీ'ఎస్టీ'బీ'సీ'లకు విద్య ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్స్ సక్రమంగా అమలు చేయాలి. గిరిజనులకు భూమి మీదహక్కులు వారి సంస్కృతి రక్షణ ఉచితన్యాయ సహాయం అందించి వారి హక్కులను రక్షణ కల్పించాలి.

### కామన్ సివిల్కోడ్

మహిళలకు దేవాలయాల ప్రవేశం కామన్ సివిల్ కోడ్ మహిళాహక్కుల రక్షణ సాంస్కృతిక ఆర్థిక రంగాలలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం మహిళల స్వశక్తికరణ మహిళా సాధికారిత .యువత సాధికారిత వ్యక్తిగౌరవం భద్రత లింగ సమానత్వం అందరికీ సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక అభివృధి వ్యూహాలతో సామాజిక న్యాయం సాధన దిశగా కృషి చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభివృద్ధి కొనసాగింపు వైపు మొగ్గుచూపేలా సామాజిక న్యాయం ఉండాలి. మెరుగైన రీతిలోసామాజికన్యాయం శాంతి సౌభాగ్యాలతో అభివృద్ధి జరగాలి. సామాజిక న్యాయం వల్ల గుణాత్మక పరిమాణాత్మక' ప్రయోజనాలు చేకూరుతాయి. సామాజిక న్యాయం ఆర్థిక వ్యవస్థలో చోదకశక్తిగా పనిచేసి ఆర్థికాభివృద్ధిని ద్విగుణీకతం చేయాలి. ప్రపంచీకరణతో ఆర్థికవ్యవస్థలో అనేక సంక్షోభలు తలెత్తాయి.. పాక్షిక నిరుద్యోగం ప్రచన్న నిరుద్యోగిత అల్పనిరుద్యోగిత ఆదాయాల్లోకోతలు అసమానతలు ఏర్పడ్డాయి. సామాజిక ఆర్థిక అసమానతలు వివిధ రూపాల్లో పెరిగాయి. సుమారు నాలుగుకోట్ల యువతకు స్త్రీలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు. కరోనా మహమ్మారికి ఆర్థికవ్యవస్థ కుదేలై పరిశ్రమలు మూతపడ్డాయని అనేక అధ్యయనాల్లో వెళ్ళడైంది.

### యువత ఆత్మహత్యలు

యువతకు పనిలేకపోవడవల్ల తీవ్రనిరాశనిస్పృహల్లో కొట్టుమిట్టాడుతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేషనల్క్రైం .బ్యూరోఅంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో2019లో 7675ఆత్మహత్య చేసుకోగా2021నాటికి ఈసంఖ్య 8058కిపెరిగింది. ఉపాధిలేకఉన్నఉపాధికోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యువశక్తి నిర్వీర్యమైమార్కెట్లోఉత్పాదక వనరుల కొరతఏర్పడి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత తగ్గి జాతీయఉత్పత్తి ఆదాయతగ్గే ప్రమాదంవుంది. దేశంలో నిరుద్యోగంతో పాటు బాలకార్మికవ్యవస్థ పెరిగిపోతుంది. బాలలచేత బిక్షాటన వెట్టిచాకిరీ బలవంతపు శ్రమదోపిడి పెరిగింది. ప్రజలకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లి అల్పకొనుగోలుశక్తితో కొట్టుమిట్టాడుతున్నారు. శాశ్వతఉపాధిఅవకాశాలు కరువైనాయి. జనాభాలో అత్యధిక శాతం మందికి సరిపడే సామాజిక భద్రతలేదు. సగానికిపైగా జనాభా అనేక రూపాల్లో వివక్షతకు గురిఅవుతున్నారు. ఆర్థికవ్యవస్థలో జరిగినఅసమానవృద్ధిఉపాధిరహిత వృద్ధిస్త్రీలుపురుషుల మధ్యవేతన అసమానతలను తగ్గించలేక పోయింది. యాంత్రికీకరణ( మెకనైజెషన్) పెరటంవల్లఉపాధిఅవకాశాలు తగ్గాయి శాశ్వత ఉద్యోగాల స్థానములో ఔట్ సోర్సింగ్గ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పెరిగి పోతున్నారు . ధరలు పెరిగిన స్థాయిలో వేతనాలు పెరగడం లేదు. దరల పెరుగుదల సామాన్యులపై ఆర్థిక భారాన్ని మోపడంవల్ల వారి కొనుగోలు శక్తిక్షీణిస్తుంది. అల్పపౌష్ఠికాహారం. అనారోగ్యం ఆకలి నిరుద్యోగంతో పాటు కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయి. సామాజిక నాయ్యం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెటో కెటాయించిన నిధులు పూర్తస్థాయిలో సద్వినియోగమయ్యేట్లు చర్యలు తీసుకోవాలి.

### నిర్బంధ విద్య చట్టం అమలు

మనదేశంలో,14సం"రాలపిల్లలకునిర్బంధఉచితవిద్యచట్టాన్నిఅమలుచెయ్యాలి. మహిళా యువజనదళిత మైనారిటీ వర్గాల సంక్షేమం కోసంప్రవేశపెట్టిన చట్టాలు చుట్టబండలైనాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల్లోచట్టాలను అమలు చేయాలన్న చిత్తశుద్ధిలోపించింది. నిర్బంధఉచిత విద్యఅందిస్తే బాలకార్మిక. వ్యవస్థ నిర్మూలిఒపబడి సామాజికనాయ్యంజరుగుతుంది .ఈదిశగా ఆశించిన మేరకు చర్యలులేవు. దేశములోని యూనివర్సిటీల్లో విద్యాసంస్థల్లో అరాచకశక్తుల స్వైరవిహారం ఘర్షణలు అలజడులు దాడులు నిత్యకృత్యమైనాయి .దేశములో2014 లోదళితుల మీదదాదాపు 43వేలదాడులు జరిగాయి. దళితబహుజనుల సామాజిక ఆర్థికపరిస్థితులుహీనంగాఉన్నాయి. భారతదేశంలోరాజ్యాంగంమార్చాలన్న వాదనలు విన బడుతున్నాయి. కానీ ఇదిసరి కాదు. సవరణలు ఇప్పటికే జరిగాయి. రాజ్యాంగం మార్చాలనడం మూర్ఖత్వం. అసలుప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా పాలిస్తే భారతదేశం ఇప్పటికే ప్రపంచ స్థాయి అభివృద్ధిలో ప్రథమస్థానంలోఉండేది. ప్రస్తుతం రాజ్యాంగం ప్రమాదంలో వుంది. అసమానవేతనాల వ్యవస్థ అమలులో వుండడంశ్రమ దోపిడిశ్రమకు తగినప్రతిఫలం లేకపోవడం వల్లతీవ్ర అసమానతలు రాజ్యమేలుతున్నయి .వ్యవసాయరంగం అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు స్థిరఆదాయాలు లేనిస్థితి .నెలకొన్నది.

### సాధికారిత సామాజిక న్యాయం

సామాన్యుని సాధికారిత' యువజన సాధికారితమహిళలపట్ల గౌరవం మహిళా సాధికారిత మహిళా కార్మికులు హక్కుల రక్షణ వారి సమస్యల పరిష్కారానికి కృషియ్యాలి. సామాజిక అంతరాలు తగ్గించడం కొనుగోలుక్తినిపెంచడం .చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు మహిళలు యువత ముందుకు రావాలిలి చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన నిర్వహణతో యువతకు మహిళలకు సముచితమైనఉపాధినికల్పించడం .సామాజికసంప్రదింపులసంస్కృతి నెలకొల్పేందుకు న్యాయమైన సమతుల్యమైన విధానాలను రూపొందించాలి .సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా జరిగేపోరాటాలను ఉధృతం చేయాలి. ప్రపంచీకరణతో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ఉపాధి అవకాశాలను కల్పించాలి. సమాన పనికి సమానవేతనంలి అభివృద్ధిలో అందరికీ సమాన అవకాశాలు కోరుకునే అభ్యుదయ ప్రగతి. శీల శక్తులు ఏకం కావాలి .భావ ప్రకటన స్వేచ్ఛ వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యం పరిరక్షింపబడాలి .మతసామరస్యం సామాజిక సమత సామాజిక సంక్షేమం సాంఘిక ఆర్థిక పంపిణీద్వారా సమాజములో పౌరులందరికీగౌరవప్రదమైన జీవన ప్రమాణాలతోకూడుకున్నమెరుగైన జీవితాన్ని అందించాలి. వనరుల సామాజికికరణ జరగాలి. సుస్థిరఆర్థిక వ్యవస్థ.. శీఘ్ర తర ఆర్థికావృద్ధి జరగాలి. పటిష్ఠమైనసామాజిక భద్రతపాలనా పరమైన బరోసా ప్రభుత్వాలు కలిపించాలి. డిజిటల్ అదునాతన సాంకేతికతను యువతకు అందించాలిలి. పౌరులందరికీ విద్య' వైద్యం కూడు గూడు గుడ్డ (రోటి కపడా 'మకాన్) మౌలిక వసతులు కల్పించాలి. అభివృధి తో పాటు ఉపాధి అవకాశాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. ఆదాయ సృష్టిజరగాలి. యువత ఉద్యమిత్వ నైపుణ్యాభివృద్ధి యువతలో "ఉద్యమిత్వ నైపుణ్యాభివృద్ధికి''ప్రభుత్వాలుపెదపీటవెయ్యాలి. ఆత్మనిర్భరతతోయువత పారిశ్రామిక వాణిజ్య వ్యాపార సేవారంగాలలో పురోగమించాలి. రాజ్యాంగంలో నిరక్షణలు" అందరికీ అం.దించాలి. అందరికీ సామాజిక న్యాయంఅందించే కృషి జరిగినపుడు మాత్రమే ఆర్థికవ్యవస్థలో సంతులిత సమానాభివృద్ధి సాధ్యమై రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయం లక్ష్యం నెరవేరుతుంది. ఆదిశగా ప్రభుత్వాలు కృషిచేస్తాయని ఆశిద్దాం.

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక**
**9440245771**

# 'దర్శి'ని

ప్రేమ రెండు అక్షరాలు
రెండు మనసులు
ఇద్దరు మనుషులు
అదొక కులం ఇదొక కులం
కలిసారుజి
కథ ఒడిసి పోలే!

కులం బుసలు కొట్టింది
పితృస్వామ్యం జడలు విప్పింది
అన్న ప్రేమ
చెల్లెలి వివస్త్ర దాకా
మధ్యలో కత్తిపోట్లు!
కట్టివేత తాళ్ళతో!

వివస్త్రను గావిస్తున్నా
పెగలని గొంతులు
బిగుసుకోని పిడికిళ్లు
కారణం ఆమె
నిచ్చెన మెట్లలో చివరి మెట్టు!
కేసు వుండదు
ఆమెకి పరువు వుండదు
ఆమెకి ఆత్మాభిమానం వుండకూడదు
ఆమె ఓ పరీక్షా నాళికలో భాస్వరం
లోలోనే మండాలి!
బైట పడితే రాజ్యం ఆమెది కాదు,
వెల కట్టే రాజ్యం సిద్ధం!
పశ్చిమం లేదు ఉత్తరం లేదు
ఈశాన్యం లేదుదక్షిణం లేదు
ఎక్కడైనా ఆమె కిందే!
కిమ్మనకుండా వుండాల్సిందే
రాజ్యం ఆమెదయ్యే దాకా!

**– గిరి ప్రసాద్ చెలమల్లు**

# సీక్వెల్స్ కు కలెక్షన్లు ఫుల్

ముంబై, ఆగస్టు 19,: బాలీవుడ్ హుషారుగా పాటలు పాడుకుంటోంది. లాస్ట్ వీక్ రిలీజ్ అయిన రెండు సినిమాల కలెక్షన్లు చూసి కడుపునిండిపోతోంది బాలీవుడ్‌కి. అందుకే పండగ చేసుకుంటున్నారు నార్త్ జనాలు. అయితే, కాసుల వర్షం కురిపిస్తున్న గదార్2, ఓఎంజీ2.. సినిమాలకు ఓ కామన్ పాయింట్ ఉంది. సన్నీడియోల్, అమీషాపటేల్ నటించిన గదార్ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కింది గదార్2. సీక్వెల్ లోనూ వారిద్దరే నటించడం అందరినీ అట్రాక్ట్ చేసిన విషయం. లాస్ట్ వీక్ రిలీజ్ అయిన ఈ సినిమా 300 కోట్ల వసూళ్లకు దగ్గర్లో ఉంది. జనాలకు నచ్చే కథ, వాళ్ల పల్స్ పట్టుకోగలిగే స్క్రీన్ ప్లే ఉంటే కోట్లు కొల్లగొట్టడం కష్టమేమీ కాదని ప్రూవ్ చేసింది సన్నీడియోల్ గదార్2.మాస్ జనాల పాకెట్లను కబ్జా చేస్తోంది గదార్2. జనాల్లోకి వెళ్లిన సినిమాలకే ఇన్నేసి వసూళ్లు తెచ్చుకోవడం సాధ్యమవుతుందని అంటున్నారు ట్రేడ్ పండిట్స్.ఇప్పటికీ నార్త్ లో హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయంటేనే, సన్నీ మూవీ హిట్ రేంజ్ ఏంటో అర్ధం చేసుకోవచ్చు. గదార్ సీక్వెల్‌కి బాక్సాఫీస్ దగ్గర గట్టిపోటీనిచ్చిన సినిమా ఓమైగాడ్2. ఆల్రెడీ ప్రేక్షకులకు బాగా నచ్చిన ఓ మైగాడ్ మూవీకి సీక్వెల్‌గా తెరకెక్కింది ఓమైగాడ్2అక్షయ్‌కుమార్ నటించిన ఈ సినిమాకు కూడా యమా క్రేజ్ వచ్చింది. అక్షయ్ వంద కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నారనే టాక్ కూడా వినిపించింది. అయితే అందులో నిజం లేదని, ఆయన సినిమాకు పార్ట్ నర్‌గా మాత్రం వ్యవహరించారని స్పష్టం చేశారు మేకర్స్.

# 100 రోజుల ముందే జాబితా...

న్యూఢిల్లీ, ఆగస్టు 19, :ఎన్నికలకు వందరోజుల ముందుగానే బీజేపీ పార్టీ నుంచి అభ్యర్థులను ప్రకటించడం అనేది ఊహించని పరిణామం. షెడ్యూల్ రాకముందే బీజేపీ ఎన్నికల కమిటీ భేటీ మల్లాగుల్లాలు పడటం మరో విశేషం. అయితే ఈ నేపథ్యంలో క ష్ట త ర వ్మై న టు వ ం టి నియోజకవర్గాల జాబితాను విడుదల చేయడం వల్ల బీజేపీ ఎలాంటి సంకేతాలు పంపిందనేది పరిశీలిస్తే దక్షిణాది రాష్ట్రమైన కర్ణాటక వ్యూహం కనిపిస్తోంది. ఇక వివరాల్లోకి వెళ్తే కర్ణాటక ఎన్నికల సమయంలో అక్కడి అభ్యర్థును ముందుగానే ప్రకటించి విజయవంతమైంది కాంగ్రెస్ పార్టీ. పేర్లు ప్రకటించిన అనంతరం వెంటనే క్షేత్రస్థాయిలోకి అభ్యర్థులు బరిలోకి దిగిపోయారు. ముమ్మరంగా ప్రచారాలు చేసుకున్నారు. తమ పార్టీ అందించబోయే సంక్షేమం గురించి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత మెజార్టీ ఓట్లు రాబట్టుకోగలిగారు. అయితే ఇప్పుడు అచ్చం అలాంటి వ్యూహాన్ని బీజేపీ అధికార మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో అనుసరిస్తోంది. మధ్యప్రదేశ్‌లో 39 మంది అభ్యర్థులను అలాగే ఛత్తీస్‌ఘడ్‌లో 21 మంది అభ్యర్థులను ఖరారు చేసేసింది. అయితే వీటిలో ఎక్కువగా రిజర్వ్‌డ్ సీట్లు ఉండగా.. మరికొన్ని సీట్లు గతంలో బీజేపీ ఎన్నడూ కూడా గెలవనివి. ఈ నేపథ్యంలో గెలుపు కఠినంగా అనిపించే నియోజకవర్గాల్లో అభ్యర్థుల ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు వీలు ఉంటుందని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. వాస్తవానికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో బీజేపీ పరిస్థితి బాగానే ఉంది. అయితే మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం అధికారంలో ఉండగా.. ఛత్తీస్‌ఘడ్‌లో మాత్రం ప్రతిపక్షంలో ఉంది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అందరి కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించి మంచి ఫలితాలు రాబట్టడంతో ఇప్పుడు అదే వ్యూహాన్ని బీజేపీ ప్రయోగిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మరో తరహా ఫార్ములాతో బీజేపీ దూసుకెళ్లేలా కనిపిస్తోంది.వాస్తవానికి తెలంగాణలో బీజేపీ అధిష్ఠానం ఇటీవల చేసిన మార్పుతో రాష్ట్రంలోని పార్టీ కేడర్‌లో ఒక్కసారిగా ఊపు తగ్గిపోయింది. బండి సంజయ్ లాంటి నేతను పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పించడాన్ని ఇప్పటికీ కూడా పార్టీ శ్రేణులు, ఆయన వర్గీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఇటువంటి పరిస్థితిలో తిరిగి ఊపు తీసుకొచ్చేందుకు అధిష్ఠానం నుంచి మాత్రం పెద్దగా ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. మధ్యప్రదేశ్, ఛత్తస్‌ఘడ్ రాష్ట్రాల్లో అభ్యర్థుల ఎంపిక విషయంపై వందరోజుల ముందుగానే దృష్టి పెట్టిన అధిష్ఠానం పెద్దలు.. అసలు తెలంగాణపై ఎందుకు దృష్టి పెట్టలేకపోతున్నారనే ప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి బీజేపీకి 35 చోట్ల తప్పితే మిగతా ప్రాంతాల్లో గట్టిగా పోటీ ఇచ్చే నాయకులు లేరట. అందుకోనవే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ జాబితాల ప్రకటన చేసిన తర్వాత గానీ బీజేపీ తమ అభ్యర్థుల జాబితా ప్రకటించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే ఈలోపు గెలుపు గుర్రాల కోసం వెతుకుతున్నట్లు రాష్ట్ర బీజేపీ నేతలు చెబుతున్నారు.

# గద్దర్ కుమారుడికి కాంగ్రెస్ టిక్కెట్..



హైదరాబాద్, ఆగస్టు 19, :ప్రజా యుద్ధనౌక గద్దర్ గొంతు మూగబోయింది కానీ.. ఆయన చివరి రోజుల్లో ప్రజాస్వామ్య రాజకీయాలు చేయాలనుకున్నారు. సొంత పార్టీ పెట్టారు. కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. ఇతర పార్టీలతో కన్నా కాంగ్రెస్ తో ఎక్కువ సన్నిహితంగా ఉన్నారు. గద్దర్ చనిపోయిన తర్వాత కూడా టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఎక్కువ బాధ్యత తీసుకున్నారు. గద్దర కుటుంబానికి అన్నీ తానై వ్యవహరించారు. ఇప్పుడు గద్దర్ చివరి కోరికను ఆయన కుమారుడి ద్వారా తీర్చాలని రేవంత్ అనకుంటున్నట్లుగా చెబుతున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ కూడా రేవంత్ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెబుతున్నారు.గద్దర్ మొదటి నుంచి విప్లవ పంథాలోనే ఉన్నారు. ఆయనకు ప్రజాస్వామ్యంపై ..ఓటు రాజకీయాలపై నమ్మకం లేదు. కానీ తర్వాత మనసు మార్చుకున్నారు. ఓటు హక్కు నమోదు చేసుకుని రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తన వయసు సహకరించకపోయినా తన కుమారుడు సూర్యంను రాజకీయాల్లోకి తెచ్చి నాయకుడ్ని చేయాలని అనకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీతో సన్నిహితంగా ఉంటున్నారు. రాహుల్ హైదరాబాద్ కు వచ్చినప్పుడు కలిశారు. తర్వాత కుటుబంంతో సహా ఢిల్లీకి వెళ్లి కలిశారు. రేవంత్ రెడ్డి కూడా గద్దర్ విషయంలో సానుకూలంగా ఉన్నారు. ఇప్పుడు గద్దర్ మరణంతో ఆయన కుమారుడికి రాజకీయ భవిష్యత్ ను కల్పించాలని రేవంత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా చెబుతున్నారు. టిక్కెట్ల కసరత్తులో చాలా కాలంగా ఉన్న రేవంత్ రెడ్డి కొన్ని రిజర్వుడు నియోజకవర్గాల్లో గద్దర్ కుమారుడి అభ్యర్థిత్వం స్వింగ్ ఓట్లను తెచ్చి పెడుతుందని నమ్ముతున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని రేవంత్ సీరియస్ గా పరిశీలిస్తున్నారు. అక్కడ సర్వేలు నిర్వహిస్తున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దళిత వర్గం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన గద్దర్ వారసుడు చట్టసభల్లోకి వెళ్లేలా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రేవంత్ చెబుతున్నారు. గద్దర్ కుమారుడు కూడా రాజకీయాలపై ఆసక్తిగా ఉన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో ఉన్న సూర్య ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇస్తే వదులుకోనని చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీకి పోటీ చేయించలేకపోతే.. పెద్దపల్లి పార్లమెంట్ నుంచి పోటీచేయించాలని కూడా రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గద్దర్ మంచి స్వభావం ఉన్న వ్యక్తి.. ఆయన లేకున్నా.. కుమారుడి రూపంలో చూడాలని.. టికెట్ ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలువాలని కాంగ్రెస్ భావిస్తోందని చెబుతున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని ఢిల్లీ హైకమాండ్‌కు కూడా రేవంత్ చేరవేసినట్లు.. అక్కడ్నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చిందని అంటున్నారు. గద్దర్ పై ఒక్క దళిత వర్గాల్లోనే కాదు.. అభ్యుదయ భావాలు ఉన్న ప్రతి ఒక్కరిలో అభిమానం ఉంది. అది ఓట్ల రూపంలోకి మారితే కాంగ్రెస్‌కూ మేలు చేస్తుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నరు.

# మహిళపై దాడి... నివేదిక ఇవ్వాలని గవర్నర్ ఆదేశం



హైదరాబాద్, ఆగస్టు19,:ఆడది అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరిగిన నాడే మనకు అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ చెప్పిన మాట తరచుగా ఏదో చోట వినిపిస్తుంది. కానీ తెలంగాణలో స్వాతంత్ర్య దినోత్సవం నాడు అర్ధరాత్రి సమయంలో ఓ మహిళపై ఇద్దరు పోలీసులు దాష్టీకానికి పాల్పడ్డారు. మహిళ అని కూడా చూడకుండా ఆగస్టు 15న రాత్రి 11 గంటల తర్వాత ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆపై లాఠీలతో దారుణంగా కొట్టి ఆమెను హింసించడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ దారుణ ఘటనపై రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తీవ్ర స్థాయిలో స్పందించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన తమిళిసై... మహిళపై జరిగిన దారుణ ఘటనపై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ లను ఆదేశించారు. 48 గంటల్లో నివేదిక ఇవ్వాలన్నారు. బాధిత మహిళకు అండగా ఉండాలని రెడ్‌క్రాస్ సొసైటీకి గవర్నర్ సూచించారు.ఆగస్టు 15 రాత్రి 11 గంటలకు ఎల్బీనగర్ చౌరస్తాలో పోలీసులకు ముగ్గురు మహిళలు కనిపించారు. స్థానికంగా ఇబ్బంది కలిగిస్తున్నారంటూ వారిని పీఎస్ కు తరలించారు. సెక్షన్ 290 కింద కేసు నమోదు చేశారు. తమను ఎందుకు తీసుకొచ్చారని మీర్‌పేటకు చెందిన మహిళ ప్రశ్నించగా.. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు శివశంకర్, సుమలత ఆ మహిళను లాఠీలతో దారుణంగా కొట్టారు. రాత్రంతా స్టేషన్ లో ఉంచి లాఠీలతో కొట్టారని బాధితురాలు ఆరోపిస్తోంది. అలాగే తన శరీరంపై లాఠీతో కొట్టినట్లుగా ఉన్న గాయాలను కూడా చూపిస్తోంది. ఆగస్టు 15వ తేదీ రాత్రి సమయంలో తాను ఇంటికి వెళ్తుండగా.. పోలీసులు వచ్చి వాహనంలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారని.. సెల్ ఫోన్ లాక్కొని చిత్ర హింసలకు గురి చేశారని ఆరోపించింది. బుధవారం ఉదయం తనను ఇంటికి పంపించినట్లు చెప్పింది. అయితే ఆమె చేస్తున్న ఆరోపణలు అన్నీ నిజం కాదని.. ఎల్బీ నగర్ ఇన్ స్పెక్టర్ తెలిపారు. మీర్ పేట నంది హిల్స్ లో బాధితురాలు నివాసం ఉంటుండగా... ఆమెతో పాటు ఆమె బంధువులు అందరూ పోలీస్టేషన్ లో ఆందోళనకు దిగారు. ఎల్బీ నగర్ జంక్షన్ వద్ద ముగ్గురు మహిళలు పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం వచ్చిందని ఎల్బీ నగర్ డీసీపీ సాయి శ్రీ తెలిపారు. 16వ తేదీ తెల్లవారుజామున పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చామని.. ఐపీసీ – 209 సెక్షన్ కింది కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ కేసులో రాచకొండ సీపీ చౌహాన్ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు పోలీసులపై వేటు వేశామని చెప్పారు. మహిళపై దాడికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతను సస్పెండ్ చేస్తూ సీపీ చౌహాన్ ఆదేశించారు. మహిళపై దాడి ఘటనపై విచారణ చేసి నివేదిక తెప్పించుకున్న సీపీ.. ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# చేతికి పతంగ్ అందుతుందా...?

హైదరాబాద్, ఆగస్టు 19, :అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ కొత్త ఎత్తులతో.. పాత పొత్తులకు పదును పెడుతోంది తెలంగాణ కాంగ్రెస్. గతంలో ఆత్మీయులుగా ఉండి? కాలక్రమంలో, మారిన రాజకీయ పరిణామాలతో దూరమైన మిత్రులను తిరిగి దరి చేర్చుకునే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే కొన్ని రహస్య సమావేశాలు కూడా జరుగుతున్నట్టు ప్రచారం ఉంది. దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీకి సహజ మిత్రుడు ఎంఐఎం. 2014 ఎన్నికల నుంచి రెండు పార్టీల మధ్య దూరం పెరిగింది. కానీ.. ఇప్పుడు, మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో తిరిగి పాత దోస్తీని పునరుద్ధరించుకునే పనిలో ఉన్నట్టు తెలిసింది. గాంధీభవన్ నాయకత్వమే అందుకు చొరవ తీసుకుందని, ఆ దిశగా హైదరాబాద్‌లో పావులు కదులుతున్నాయని చెప్పుకుంటున్నారు.అదే సమయంలో.. అధికార పార్టీతో చెట్ట పట్టాలేసుకుని తిరుగుతున్న ఎంఐఎం.. క్లారిటీ లేని కాంగ్రెస్ పార్టీతో తిరిగి జత కడుతుందా అన్న ప్రశ్నలు సైతం వస్తున్నాయి. అయిననూ పోయి రావలె.. అన్నట్టుగా టి కాంగ్రెస్ తన ప్రయత్నాల్లో తాను ఉందట. ఎన్నికల్లో తమతో కలిసివచ్చే మిత్రుల కోసం అన్వేషిస్తున్న గాంధీభవన్ అతి ముఖ్యనేత ఒకరు తాజాగా ఎంఐఎం అధినేతతో భేటీ అయ్యారట. దానికి ముందు ఆ అతి ముఖ్యనేత కాంగ్రెస్ పార్టీలోనే పెద్దలుగా చెప్పుకునే ముఖ్య నేతతో సమావేశమై కీలక చర్చలు జరిపినట్టు తెలిసింది. బుధవారం రాత్రి పొద్దు పోయాక ఎంఐఎం అధినేతతో కాంగ్రెస్ కీలక నేత సమావేశమైనట్టు సమాచారం.. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఏం చర్చించారు..? రాజకీయంగా కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పనిచేసే అవకాశం ఉందా ? ఇప్పటికే కేసీఆర్‌తో మిత్రుత్వం ఉన్న ఎంఐఎం.. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంటుందా అన్న ప్రశ్నలు పొలిటికల్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూడా.. ఎంఐఎం మా మిత్రపక్షమే.. వచ్చే ఎన్నికల్లో కూడా మాతోటే ఉంటుందని స్పష్టత ఇచ్చారు కేసీఆర్. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కి చెందిన అతి ముఖ్యమైన నేత ఎంఐఎం ముఖ్యలతో సమావేశం కావడంపై హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. అదే సమయంలో మరో వార్త కూడా ప్రచారంలో ఉంది. దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేకంగా పెట్టిన ఇండియా కూటమిలో చేరమని ఎంఐఎం నేతల్ని అడగడానికి వెళ్ళారన్నది ఆ వార్తల సారాంశం. మరి ఇండియా కూటమిలో చేరడానికి మజ్లిస్ నాయకత్వం ఆసక్తిగా ఉందా? ఒకవేళ చేరినా? తెలంగాణలో కాంగ్రెస్‌తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉందా అన్న ప్రశ్నలకు మాత్రం ప్రస్తుతానికి సమాధానం లేదు. ఎంఐఎంతో కలిసి పని చేస్తే.. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు నాలుగైదు జిల్లాల్లో కాంగ్రెస్ కలిసిచ్చే అవకాశం ఉంది. అందుకే? మజ్లిస్‌తో ఫ్రెండ్‌షిప్ పునరుద్ధరణకు టి కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారట. అయితే..ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ కి దూరమైన ఎంఐఎం ఇప్పుడు కలిసి రావడానికి బలమైన కారణం ఏముంది ..? అన్న చర్చ కూడా నడుస్తోంది. ఈ పరిణామాలపై అటు అధికార పార్టీ కూడా నజర్ పెట్టినట్టు సమాచారం. భేటీకి వెళ్ళిన నాయకులు మాత్రం అసలేం జరగనట్టే వ్యూహాత్మక మౌనం పాటిస్తుండటంతో? సస్పెన్స్ పెరుగుతోంది.

# బీసీ ఓట్లకు ప్రధాన పార్టీల గాలం

హైదరాబాద్, ఆగన్ట 19, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన పార్టీలన్నీ ఓటు బ్యాంకులపై దృష్టి సారించాయి. బీసీల ఓట్లను గంపగుత్తగా సాధించడమే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో పెరిగిన జోష్ ఆ పార్టీ మరింత పదునుగా, పకడ్బందీగా అమలు చేయడానికి వ్యూహాలను రూపొందిస్తోంది. అదే కర్నాటక ఎన్నికల ఫలితం బీజేపీని దిగాలు పడేలా చేసింది. తెలంగాణలో పాగా వేయడం ఖాయమన్న స్థాయి నుంచి.. ఉన్న బలాన్ని, పరపతిని నిలుపుకుంటే చాలన్నట్లుగా ఆ పార్టీ రాష్ట్ర శ్రేణులు చతికల బడ్డాయి. దీంతో అధిష్ఠానం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర నాయకులలో ఉత్సాహాన్ని నింపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. కర్నాటకలో జరిగిన పొరపాట్లకు తావివ్వకుండా తెలంగాణలో మరింత పకడ్బందీగా అధికారమే లక్ష్యంగా అడుగులు వేయాలని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగల బీసీ ఓట్లపై గురి పెట్టింది. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకుని.. బీసీలను దరి చేర్చుకుంటే విజయం నల్లేరుమీద బండినడకే నని భావిస్తూ ఆ దిశగా పావులు కదుపుతోంది. అయితే 2018 ఎన్నికలకు 2023 ఎన్నికలకు మధ్య పోలిక పొంతన ఉండే అవకాశం లేదని, ఈ రెండు ఎన్నికల నడుమ టీఆర్ఎస్ ? బీఆర్ఎస్ లకు మధ్య ఉన్నంత వ్యత్యాసం ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు ఎన్నికలలో బీఆర్ఎస్ (అప్పుడు టీఆర్ఎస్) రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు ఎన్నికలలో కీలకంగా నిలిచిన తెలంగాణ సెంటిమెంట్ కేసీఆర్ పార్టీ పేరు మార్చడంతో ఉనికిలోనే లేకుండా పోయింది. కేసీఆర్ జాతీయ రాజకీయాల ఆకాంక్ష తెలంగాణ సెంటిమెంట్ ఏ పార్టీకి దక్కకుండా చేసింది. స్వయంగా ఆయన పార్టీ కూడా ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ ను ప్రస్తావిస్తే నవ్వుల పాలయ్యే పరిస్థితి ఉంది. తెలంగాణ తెచ్చాం అని చెప్పుకునే అవకాశం బీఆర్ఎస్ కు, తెలంగాణ ఇచ్చాం అని క్లెయిమ్ చేసుకునే చాన్స్ కాంగ్రెస్ కు లేకుండా పోయింది. ఇక సోనియమ్మనే కాదు.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి అంటూ పర్లమెంటు వేదికగా దివంగత సుష్మా స్వరాజ్ సెంటిమెంట్ రగిల్చి లబ్ధి పొందేందుకు అప్పట్లో తన శాయశక్తులా ప్రయత్నించారు ఇప్పుడు బీజేపీకి తెలంగాణ ఆవిర్భావానికి తామూ సహకరించాం అని చెప్పుకునే అవకాశం కూడా లేదు. అందుకనే రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర ఆవిర్భావం తరువాత తొలిసారిగా తెలంగాణ నినాదం లేకుండా జరుగుతున్నాయని చెప్పవచ్చు. ముఖ్యంగా సెంటిమెంట్ ను ఉపయోగించుకుని ఇంతవరకు గరిష్ట ప్రయోజనం పొందిన బీఆర్ఎస్( టీఆర్ఎస్) రానున్న ఎన్నికలలో ఆ కారణంగానే గరిష్టంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. జాతీయ రాజకీయాలలో కీలక భూమిక పోషించాలన్న ఆకాంక్షతో రూటు మార్చిన కేసీఆర్.. చేజేతులా తెలంగాణ తెచ్చిన పార్టీగా, నేతగా బీఆర్ఎస్ కు ఉన్న గుర్తింపును తుడిచేశారు. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త వరవడికి, కొత్త అధ్యాయానికి తెర తీశాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ పార్టీలు కులం కార్డును తెరమీదకు తీసుకువచ్చాయి. ముఖ్యంగా బీసీ కార్డు తురుపు ముక్కగా మార్చుకుని వి జ య ం సో పా నా ల ం అందుకోవాలని చూస్తున్నాయి. బీజేపీ తెలంగాణలో ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. అధికారంలోకి వస్తే బీసీ జనాభా ఆధారంగా బడ్జెట్ లో కేటాయింపులు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా, నామినేటెడ్ పదవుల్లో పెద్ద పీట, బీసీల్లోని చిన్న కులాలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేయడంతో పాటు పల్లెపల్లెకూ బీసీ – ఇంటింటికీ బీజేపీ' పేరుతో పెద్ద ఎత్తున ప్రచారమూ ఆరంభించింది. బీజేపీ ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంటే.. రాజకీయ చాణుక్యుడిగా పేరుపొందిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అధికార బీఆర్ఎస్ మరోలా ముందుకెళ్తోంది. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా బీసీలలో వెనకబడిన కులాలకు లక్ష ఆర్ధిక సాయం చేస్తామని ప్రకటించింది. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా బీసీ నినాదంతో రాబోతుంది.

# షాబాద్ మండల కార్మిక విభాగం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండల కార్మిక విభాగం నూతన కమిటీ ఎన్నుకోవడానికి ముఖ్య అతిథులుగా : కర్ర శ్రీశైలం బహుజన్ సమాజ్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షులు బిఎస్పీ షాబాద్ మండల అధ్యక్షులు మల్లీ వెంకటేష్ సీనియర్ నాయకులు మున్నూరు కాపు శ్రీనివాస్ షాబాద్ మండల కార్మిక విభాగ అధ్యక్షులు, కర్రే రవికుమార్ ఉపాధ్యక్షులు ,ఎస్ మల్లేష్ కార్యదర్శి, ఎదురే రామచంద్రయ్య ప్రధాన కార్యదర్శి ,చాకలి గణేష్ ట్రెజరర్ ,ఇంటి ఇంకా సురేష్ కార్యదర్శి ,లింగాల భాస్కర్ సలహాదారులు, బైండ్ల సామి విచ్చేసి షాబాద్ మండల కార్మిక విభాగం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లగల్లా.యాదగిరి మాట్లాడుతూ లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని , కార్మికులు పాలసీదారులు సహజ మరణం పొందితే ఒక లక్ష 30 వేలు ఇన్సూరెన్స్ వస్తుందని తెలియజేస్తూ అలాగే ప్రమాదవశత్తు మరణం వల్ల 6 లక్షలు వస్తుందని ఆయన అన్నారు తెల్లా రేషన్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్క వ్యక్తి ఈ లేబర్ ఇన్సూరెన్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉ ంటే ఒక్కొక్కరికి వివాహ నజరాగా 30000 ప్రసవ కానుకగా 30,000 చొప్పున వచ్చే అవకాశం ఉందని అన్నారు ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి కావున కార్మికుల అందరికీ లేబర్ ఇన్సూరెన్స్ అందే విధంగా తెలియజేయాలని అన్నారు వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి యొక్క సమస్యను తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పి .నర్సింలు పి .కృష్ణయ్య పి. జంగయ్య సి .మహేందర్,పోచయ్య ,శ్రీధర్ బిట్టు ,నరేందర్ దోసాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



బోనకల్, ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, ప్రోగ్రాం ఆఫీసర్- మాతా శిశు సంరక్షణ డాక్టర్ బెజవాడ సైదులు సందర్శించడం జరిగింది.సాధారణ విజిట్ లో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించారు. అన్ని హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి రివ్యూ చేశారు. కెసిఆర్ కిట్ పోర్టల్ నందు గర్భిణీ స్త్రీల నమోదు, గవర్నమెంట్ హాస్పిటల్ డెలివరీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీ నందు స్టాఫ్ తో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని ప్రోగ్రామ్స్ లో టార్గెట్ అచీవ్ చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఓపి ఎక్కువగా వస్తుండడం, సాధారణ కాన్పులు డ్యూటీ టైంలోనే కాక రాత్రులు కూడా ఎక్కువ అవ్వడం దృష్ట్యా అదనంగా స్టాఫ్ నర్స్ ను , ఒక డాక్టర్ను నియమించమని అడగటం జరిగిందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ తో డి ఎం ఎండ్ండ్ హెచ్ ఓ తో మాట్లాడి ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్డింగ్ పనిని ఇఇ ఆందోల్ తనిఖీ



హైదరాబాద్ 21 ఆగస్టు ప్రజాపాలన: నిజాంపేట మండల కేంద్రములో ప్రగతిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ పనిని ఇఇ ఆందోల్ తనిఖీ చేశారు.సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను సోమవారం నాడు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆందోల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క తనిఖీ చేశారు. నిజాం పేట మండల కేంద్రము లో ప్రగతి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ ఇటుక కట్టడం పనిని తనిఖీ చేశారు. నారాయణ్ ఖేడ్ పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్.రాకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా అంతడుపుల సతీష్




శంకరపట్నం ఆగస్టు 21 ప్రజాపాలన రిపోర్టర్: తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల అధ్యక్షుడిగా మెట్టుపల్లి గ్రామానికి చెందిన అంతడుపుల సతీష్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల కాంతం సోమవారం ప్రకటించారు. గత కొద్ది రోజులుగా మండలంలో ఉత్కంఠ రేపిన ఈ అధ్యక్ష పదవి పోటీకి తెరదించుతూ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ ను ప్రకటించారు. మండలంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తన నియామకానికి కృషిచేసిన మండల నాయకులకు సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భట్టి సిఫారస్ తో లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



బోనకల్, ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో షేక్ వలీబి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొనగా అట్టి బిల్లులను తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకి దరఖాస్తు చేసుకొనుగా భట్టి విక్రమార్క సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు చేయడమైనది. ఆ చెక్కును మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం, సొసైటీ నెంబర్ మరీదు వెంకటరావు ,మైనారిటీ నాయకులు షేక్ మౌలాలి ,ఎస్కే నాగుల్ మీరా, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పుల రమేష్ ,షేక్ జాన్ బాషా, షేక్ సలీం, షేక్ మదర్ సాహెబ్, షేక్ హుస్సేన్ ,అబ్దుల్ రసూల్, షేక్ బాబా, షేక్ మస్తాన్, కే నజీర్, ఎస్.కె మదర్ ,ఎస్కే పాషా తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి రసమయికి టికెట్ ఖరారు



శంకరపట్నం ఆగస్టు 21 ప్రజాపాలన రిపోర్టర్: రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా మానకొండూరు నియోజకవర్గానికి రసమయి బాలకిషన్ టికెట్ ను కేటాయించడాన్ని హర్షిస్తూ సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి రసమయి బాలకిషన్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ముచ్చటగా మూడవసారి రసమయిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంటా మహిపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చౌడమల్ల వీరాస్వామి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని కూల్చివేసిన ఆర్.ఐ విశ్వనాథ్





మేడ్చల్ (ప్రజాపాలన ప్రతినిధి) : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 689లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలను చేపడుతున్న అక్రమార్కులకు బుద్ధి చెప్పిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్. అమాయకపు ప్రజలను వలలో వేసుకొని తక్కువ ధరలకే భూముల్లో ఇల్లు కట్టించి ఇస్తామంటూ మోసం చేసి ప్రభుత్వ భూములు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్న వైనం జవహర్ నగర్ లో సాధారణంగా మారింది. ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. జవహర్ నగర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కబ్జాదారులకు పలుమార్లు హెచ్చరించిన లాభం లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కాక అమాయకపు ప్రజలను రెవెన్యూ అధికారుల విధి నిర్వహణకు అడ్డుపడే విధంగా సిద్ధం చేసి ఉంచుతున్నారు. సర్వే నంబర్ 689లో చేపట్టిన అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడానికి వెళితే బాధితులు అడ్డుపడతారని గమనించి జవహర్ నగర్ టౌన్ ప్లానింగ్ అధికారి స్రవంతి,సాయి, జవహర్ నగర్ ఎస్సై అనిల్ తోపాటు పోలీస్ సిబ్బంది లో మహిళా కానిస్టేబుల్ లతో మరియు మున్సిపల్ సిబ్బంది సహకారంతో డెమోషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. ఇకమీదట ఎలాంటి అక్రమ నిర్మాణమైన ఉపేక్షించబోయేది లేదంటూ తక్షణమే కఠిన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతానని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడానికై ఎంతో కృషి చేస్తున్న జవహర్ నగర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ ను ప్రశంసలతో ముంచెత్తారు.

## విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసిన ప్రభుత్వాలు.

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్**
**కలెక్టరేట్ ముట్టడి, డిఆర్ఓ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : విద్యారంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, డిఆర్ఓ కదం సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మిడే భీమేష్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి విద్యారంగాన్ని ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని, రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంలు గడిచిపోతున్న ప్రభుత్వ రంగ విద్యను కాపాడలేక పోతుందన్నారు. విద్యార్థులకు గత 3 సంవత్సరాల నుండి రూ 517 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని, ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్స్, డీఈవో, ఎంఈఓ, పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. గురుకులాలు, కేజీబీవీ మోడల్ స్కూల్స్, యూనివర్సిటీ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మెటిక్, చార్జీలను పెంచాలని కోరారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో అన్ని పాఠశాలను చేర్చి అభివృద్ధి పరచాలని. ప్రభుత్వం ఎస్ఎఫ్ఐ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్.కె జాఫర్, ప్రకాష్, రామ్ చందర్, అయూబ్ ఖాన్, సాయినాథ్, అశోక్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాఖి వేడుకలు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21(ప్రజాపాలన,ప్రతినిది) : జిల్లా కేంద్రంలోని నూతన పోలీస్ కార్యాలయంలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్, అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జీవితంలో ఏ పని ఏ వృత్తి చేసినా ఆనందం కోసం పరితిప్పించడం మానవుని సహజ లక్షణామని, సేవా మరియు ఇతర సహాయ కార్యక్రమాల్లో ఆత్మ సంతృప్తితో చేయడం ముఖ్యమనిఅన్నారు. నీతి నిజాయితీ ద్వారా జీవితాన్ని కొనసాగించాలని, ఆనందం అనేది జీవితం ఆఖరి దశలోనే కాదు, జీవిత ప్రయాణం మొత్తం ఆనందించాలని పేర్కొన్నారు. చేసే పనిని లేదా ఉద్యోగాన్ని, జీవితాన్ని ప్రేమిస్తే నిజమైన ఆనందం కలుగుతుందన్నారు. ఆనందం కోసం చేసే పని జీవితాంతం ఆహ్లాదన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం ఎస్పీ కి బ్రహ్మకుమారిస్ మనీషా, నాగమణి, రాఖి కట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్, రానా ప్రతాప్,రమేష్, పెద్దయ్య, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి భారతీయ రాష్ట్ర సమితి తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి టికెట్ను పైలట్ రోహిత్ రెడ్డి టికెట్ ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కేసీఆర్ జాబితాను విడుదల చేశారు. బషీరాబాద్ మండల కేంద్రంలో బాణాసంచెను అధిక సంఖ్యలో కాల్చారు. మండల ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడంతో బషీరాబాద్ లో ఆనందోత్సవాలతో బాణ సంచెను కాల్చారు. తాండూరు టికెట్ ను రోహిత్ రెడ్డికి వస్తుందని ఆశించారు. అసెంబ్లీ స్థానానికి పోటీపడిన పట్నం మహేందర్ రెడ్డి టికెట్ను ఆశించి విఫలమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉంటారో తప్పకుండా ప్రజలు పరిశీలకులు మాట్లాడుకుంటున్నారు.

## సీటు మనదే గెలుపు మనదేకమల్ రాజుకి శుభాకాంక్షలు: మేడికొండ కళ్యాణి కిరణ్




మధిర ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ మనసులో మాట సీటు మనదే గెలుపు మనదే అంటూ లింగాల కమల్ రాజు కి అధిష్టానం మధిర ఎమ్మెల్యేగా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇవ్వటం పట్ల అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించి, తీసుకొచ్చిన తెలంగాణ అన్ని రంగాల్లో అన్ని వర్గాలు అభివృద్ధి చేస్తూ పరుగులు పెట్టిస్తున్న తెలంగాణ జాతిపిత కెసిఆర్ రెండు నెలల్లో రాష్ట్రంలో జరుగబోవు అసెంబ్లీ ఎన్నికల కోసం ఎంతో ముందు చూపుతో వ్యూహాత్మాకంగా ఈరోజు ఖరారు చేసిన అభ్యర్థుల జాబితాలో కెసిఆర్ ఆశీస్సులతో మధిర అభ్యర్థిగా మధిర అభివృద్ధి ప్రదాత లింగాల కమల్ రాజు ని ఎంపిక చేసిన సందర్భంగా కమల్ రాజు కి శుభాకాంక్షలు.ఆ రాజ రాజ నరేంద్రుడి ఆశీస్సులతో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా గొప్ప విజయం సాధించిమధిర మట్టికి విముక్తి కల్పించాలని మనస్ఫూర్తిగా వారు తెలిపారు

## మధిర బిఆర్ఎస్ అభ్యర్థిగా కమల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్



మధిర ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిర బి ఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం లింగాల కమల్ రాజు కి అధిష్టానం మధిర ఎమ్మెల్యేగా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇవ్వటం పట్ల మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించి, తీసుకొచ్చిన తెలంగాణ అన్ని రంగాల్లో అన్ని వర్గాలు అభివృద్ధి చేస్తూ పరుగులు పెట్టిస్తున్న తెలంగాణ జాతిపిత కెసిఆర్ రెండు నెలల్లో రాష్ట్రంలో జరుగబోవు అసెంబ్లీ ఎన్నికల కోసం ఎంతో ముందు చూపుతో వ్యూహాత్మాకంగా ఈరోజు ఖరారు చేసిన అభ్యర్థుల జాబితాలో కెసిఆర్ ఆశీస్సులతో మధిర అభ్యర్థిగా మధిర అభివృద్ధి ప్రదాత లింగాల కమల్ రాజు ని ఎంపిక చేసిన సందర్భంగా కమల్ రాజు కి శుభాకాంక్షలు.ఆ రాజ రాజ నరేంద్రుడి ఆశీస్సులతో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా గొప్ప విజయం సాధించిమధిర మట్టికి విముక్తి కల్పించాలని మనస్ఫూర్తిగా మున్సిపల్ చైర్మన్ మొండితోక డెతోక లక జయకర్ వారు తెలిపారు.

## అంబరాన్నంటిన బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు




సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి:శాసనసభకు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలోని చింతప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలను జరుపుకున్నారు. భారీ బాణసంచా కాల్చి, మిఠాయిలను పంచి అంబరాన్ని తాకేలా సంబరాలను జరుపుకున్నారు. అదేవిధంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ కూడళ్లు, వార్డుల్లో పార్టీ శ్రేణులు, చింతప్రభాకర్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

# మధిర బిఆర్ఎస్ అభ్యర్థిగా లింగాల కమల్ రాజును ప్రకటించిన అధిష్టానం

## స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ నాయకులు



మధిర ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో మధిర బి ఆర్ ఎస్ అభ్యర్థిగా లింగాల కమల్ రాజు ప్రకటించిన అధిష్టానం నియోజవర్గ పరిధిలో బిఆర్ఎస్ నాయకుల్లో ఆనందం సంబరాలు నియోజవర్గం లోముఖ్యమంత్రి సర్వేలో కమల్ రాజుకే అనుకూలం తొలి జాబితాలోనే కమల్ రాజుకి చోటు మధిరలో పాత కాపుల మధ్యనే మళ్లీ ఫైట్

మధిర అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థిగా లింగాల కమల్ రాజును ఎంపిక చేసిన నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు. ముఖ్యమంత్రి నిర్వహించిన అన్ని సర్వేల్లో లింగాల కమల్ రాజ్ కి అనుకూలంగా ఉండటంతో ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు తెలిపింది. తొలి జాబితాలోనే కమల్ రాజు పేరును అధిష్టానం ప్రకటించడం నియోజవర్గంలో గులాబీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు స్వీట్లు టపాసులు పెంచి రానున్న రోజుల్లో బిఆర్ఎస్. మధిర జెండా ఎగరేస్తాను అంతేకాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ హోదాలో నిరంతరం ప్రజల్లో ఉండటం ఆయనకు కలిసి వచ్చింది. ఆయనకు పోటీగా ఉన్న వ్యక్తులు అధికార పార్టీ నుండి వెళ్లిపోవడంతో లింగాల కమల్ రాజ్ కి లైన్ క్లియర్ అయింది. ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న లింగాల కమల్ రాజ్ నాలుగో సారి మధిర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారు. నాలుగు సారి కూడా భట్టి విక్రమార్క కమల్ రాజ్ మధ్య పోటీ జరగనుంది. తొలిసారిగా మధిర అసెంబ్లీ స్థానం నుండి 2009 అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన లింగాల కమల్ రాజు 1400 ఓట్లతో ఓడిపోయా రు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం నుండి మరోసారి పోటీ చేసిన లింగాల కమల్ రాజ్ 12 వేల ఓట్లు తేడాతో ఓడిపోయారు. అధికార టిఆర్ఎస్ పార్టీ నుండి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన లింగాల కమల్ రాజ్ 3500 ఓట్లతో మరోసారి ఓడిపోయారు. రేపు రానున్న రోజుల్లో జడ్పీ చైర్మన్ లింగల కమల రాజ్ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో బి ఆర్ ఎస్ పార్టీ గెలవడం ఖాయం నాయకులు తెలిపారు

## సమ్మెలో భాగంగా రోడ్డు పై రాస్తారోకో చేపట్టిన ఎఎన్ఎంలు



మంచిర్యాల టౌన్, ఆగష్టు 21, ప్రజాపాలన: సమ్మెలో భాగంగా రోడ్డు పై రాస్తారోకో చేపట్టిన కాంట్రాక్టు ఎఎన్ఎం లు తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్బోజు రమణ దుంపల రంజిత్ కుమార్ లు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ మధ్య కాలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య డిహెచ్ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి అనంతరం రెగ్యులర్ చేసేది లేదని చెప్పడం జరిగింది అని అన్నారు. ఇది సరైంది కాదు ఎందుకంటే కాంట్రాక్టు ఎఎన్ఎంలు గత కరోనా సమయంలో ఎంత కష్టపడ్డారో అందరికి తెలుసు ఒకవైపు ప్రాణాలు పోతున్న ప్రజల ప్రాణాలు రక్షించడానికి సేవలు అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ సేవలను గుర్తుంచుకోకుండా ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం చాలా దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలి. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని దీనికి బాధ్యత ప్రభుత్వమే వహించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి పద్మ కార్యదర్శి మంజుల కవిత తులసి రాజేశ్వరి శ్రీలత వినోద సుజాత మాధవి శైలజ స్వప్న వసంత ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ది హ్యాపీ స్కాలర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**జె వి ఎస్ టి , ఎన్ ఎస్ సి విద్యార్థి సంఘాల డిమాండ్**



మంచిర్యాల టౌన్, ఆగష్టు 21, ప్రజాపాలన: ది హ్యాపీ స్కాలర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జె వి ఎస్ టి , ఎన్ ఎస్ సి విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. అనంతరం డి ఇ ఓ యాదయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరేళ్ళ నితీష్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో గల ది హ్యాపీ స్కాలర్స్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి వారి ఇష్టానుసారంగా పాఠశాలను నడిపిస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో సరైన ఫైర్ సేఫ్టీ, బోధించడానికి సరైన క్వాలిఫైడ్ అయిన టీచర్లు లేరని, పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి సరైన గ్రౌండ్ లేదని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్ల తీసుకుంటున్నారు అని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల పై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సేవా సంస్థ పట్నం మాణిక్యం



ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని వారాలుగా జిల్లా కేంద్రం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈ కార్యక్రమం జరుగుతోంది. ఆసుపత్రికి వచ్చే రోగులు తదితరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి బాషా, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల రూపాయలు వెచ్చించి అంగు ఆర్బాటాలతో నిర్మించిన తహాశిల్దార్ కార్యాలయాల్లో గత వారం రోజులుగా కనిపించని రెవెన్యూ అధికారులు



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 21 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయంలో గత వారం రోజులుగా చూద్దామన్నా కనించని రెవెన్యూ అధికారులు. రెవెన్యూ వ్యవస్థను సర్వనాశనం చేస్తున ఈ బీ ఆర్ఎస్ ప్రభుత్వం. ధరణి పేరుతో రైతులను అగం చేసి, వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి, వీఆర్ఏ లను పర్మినెంట్ పేరుతో గ్రామాల్లో ప్రభుత్వ భూములను బీ ఆర్ఎస్ నాయకులకు యధేచ్ఛగా కబ్జా చేసుకునేందుకు వీలు ను కలిపించింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోనే కేసీఆర్ కి పథకాలు గుర్తుకు వస్తాయి. బీసీ బంధు అని, మైనారిటీ బంధు అని, గృహ లక్ష్మి అని పథకాలు పెట్టీ వాటికి షరతులుగా క్యాస్ట్ ఇన్ కామ్ సర్టిఫికెట్ లు తప్పని సరి అని రూల్ పెట్టీ ప్రజలను తహశీల్దార్ కార్యాలయానికి పరుగులు పెట్టించి పేద మధ్య తరగతి ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నది ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం. కళ్యాణ లక్ష్మి, శాధి ముభారక్ , క్యాస్ట్, ఇన్ కామ్, గృహ లక్ష్మి వంటి పదకాలకు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అక్కడ సరైన సిబ్బంది ఎమ్మార్వో ఆర్ ఐ వీఆర్ఏ, లు లేక గృహ లక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయలు ఏమో గానీ గత వారం రోజులుగా పేద మధ్య తరగతి ప్రజలు ఆటో కిరాయిలకే సగం డబ్బులు అయిపోతున్నాయి అని బాధతో తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వాళ్ళు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే అధికారులను నియమించాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. లేని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు బీ ఎస్ పి తెలుపుతాము అని హెచ్చరిస్తున్నాయి.. ఈ కార్యక్రమంలో బీ ఎస్ పి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి చిత్రం కృష్ణ, బాంగారి మైసయ్య, చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాసిల్దార్ చిట్టెంపల్లి స్వామి మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో సన్మానం



మధిర ఆగస్ట 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు ఆళ్ల కృష్ణలి ఆధ్వర్యంలో తాసిల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన చిట్టెంపల్లి స్వామి మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నాయకులు వివిధ హోదాల్లో ఉన్న మున్నూరు కాపులు పాల్గొని తాసిల్దార్ చిట్టెంపల్లి స్వామి శాలువా , పుష్పగుచ్చాలు తో శుభాకాంక్షలు అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాసిల్దారుగా ప్రజల అభిమానం తో మంచి అధికారిగా వివిధ ప్రదేశాల్లో పనిచేసిన వ్యక్తిని ప్రతి ఒక్కరికి కలుపుకుంటూ అందరు అభిమానం సేవ చేస్తూ పనిచేస్తారని ఇక్కడ నూతనంగా అధికారిగా ప్రజల అభిమానం పనిచేసే మంచి అధికారిగా ఉంటారని వారు తెలిపారు వారికి శుభాకాంక్షలు తెలిపి ఆరోగ్య ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు నీలం వెంకటేశ్వరరావుమండల కార్యదర్శి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మున్సిపాలిటీ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణలి, సూరంశెట్టి కిషోర్, పులిబండ్ల చిట్టిబాబు, కొఠారి రాఘవ, తోగరు ఓంకార్ యన్నం శెట్టి అప్పారావు యన్నం కోటేశ్వరరావు శ్రీపాల శెట్టి వెంకట్రావు మిరియాల సీతారామయ్య తిరువేదల వెంకటేశ్వరరావు రామిశెట్టి నాగేశ్వరరావు తోట సాయి, నీలం అనమయ్య, ఆది వెంకటేశ్వరరావు పెద్దబ్బాయి, చెన్నం స్వామి అన్నెం మురళి కాశీనా నాగభూషణం ,ఆళ్ల శ్రీను ,గూడెల్లి నారాయణ ఆకుల స్వామి ,దేశెట్టి రంగయ్య, దేశెట్టి జగ్గయ్య, గాజుల నాగేశ్వరరావు, ధనిశెట్టి సంపత్ కుమార్, చిన్నం మణికంఠ ,బియ్యవరపు రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ దేవరాం నాయక్ సపావట్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 21ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం:- మంచాల మండలములోని ఎల్లమ్మతండా గ్రామములో రాంబ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా అమ్మాయి పెళ్లి కనుకగా నవ సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ - దేవరాం నాయక్ సపావట్ ఆర్థిక సహాయంగా 5,000/- రూపాయల చెక్కును తల్లి సపావట్ మస్రు మరియు కుమారుడు మధుసుధన్ కి అందజేశారు. ఈ సందర్భంగా దేవరాం నాయక్ మాట్లాడుతూ రాంబ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా గ్రామములోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని, గ్రామములోని ప్రతి పేదింటి ఆడపిల్లల పెండ్లికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో ఈ ఆర్థిక సహాయాన్ని రాంబ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సపావట్ సామ్యా నాయక్, రామావత్ సురేష్ నాయక్, రామావత్ రాంచంద్ నాయక్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతిలో పాడి పోషణ మేలైన పశుగ్రాసాలు ఆర్థిక అభివృద్ధికి దోహదం: వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి



మధిర రూరల్ ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంనందు పశు ఆరోగ్య వైద్య శిబిరం మండల పశు సంవర్ధక శాఖ డాక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ వైద్య శిబిరంను వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి తొగరు వరలక్ష్మి ప్రారంభించినారు. ఈ సందర్భంగా పాడి పశువుల పోషకులను ఉద్దేశించి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి, బలవర్ధకమైన మేలైన పశుగ్రాసాలతో అధిక ఉత్పత్తి ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని సందర్భంగా తెలిపారుఈ వైద్య శిబిరాలలో అన్ని పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేసి, నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో అధికారులు వి ఎల్ ఓ రఫీ అహ్మద్, కొండల రావు, వెంకటేశ్వర్లు, జాన్ బీ, గోపాల మిత్రులు వలరాజు, అప్పారావు, వెంకటేశ్వర్లు తదితరులు పెద్దలు తొగరు ఓంకార్, మేడికొండ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వల్లే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకై 5లక్షల ఆర్థిక సహాయం



మధిర రూరల్ ఆగస్టు 21 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో సోమవారం నాడు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మధిర మండలం లితొండల గోపవరం, ఖమ్మంపాడులి గ్రామాల్లో బూత్ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. బూత్ కమిటీల ఇన్చార్జ్ ఈ సందర్భంగాబండారు నరసింహారావులి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు 5లక్షల సహాయం అందిస్తామని, ఆడబిడ్డలకు 500/రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే వారికి 5000/-రూపాయల పెన్షన్ అందిస్తామని,18సం"లు పైబడిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటర్, మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 5లక్షల వరకు ఉచిత వైద్యం, మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగులకు 4వేల నిరుద్యోగ భృతి అందిస్తామని,అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందిస్తుందని సవివరంగా వివరించారుఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి కాంగ్రెస్ పార్టీ నాయకులు లినిడమనూరు వంశీకృష్ణలి కంభంపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు లిమువ్వా వెంకయ్య బాబులి తొండల గోపారం గ్రామ శాఖ అధ్యక్షుడు లిచేబ్రోలు కృష్ణ, ఎస్ కే కన్నా సాహెబ్లి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చేందుకు కృషి చేయాలి

**లక్ష్మీపురంలో బూత్ లెవల్ సమావేశం విజయవంతం**



బోనకల్ ,ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మధిర శాసనసభ్యులు సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదేశ అనుసారం సోమవారం గ్రామాల్లోని బూత్ లెవెల్ కమిటీల అధ్యక్షులు చేబోలు వెంకటేశ్వరరావు, ఉమ్మనేని రమేష్, ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోని పార్టీ బలోపేతం, గ్రామాల్లోని ఇంకా చేయవలసిన అభివృద్ధి పనులు పై చర్చ, దళిత బంధు. బీసీ బందు. మైనార్టీ బందు.లపై అవగాహన కల్పించడం జరిగింది.మధిర నియోజకవర్గంలో ఎలాంటి బంధు లైన బిల్లు పాస్ కావాలన్న మధిర ఎమ్మెల్యే సంతకం తప్పనిసరి అని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బూటకపు నాయకులు చేసే ప్రచారాలకు, ప్రలోభాలకు లొంగొద్దని, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మరి రామారావు, కీలారు వెంకటేశ్వర్లు, నాయకులు చింతల గోవిందరావు, ఈదరా వెంకటేశ్వర్లు, పెద్దప్రోలు మురళి, యంగల గౌతమ్, ఇరుగు రాజేష్, మర్రి సీతారాములు, రమేష్, ఇరుగు లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు కారం'లో సరికొత్త వేరియేషన్స్




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమా ఇంటర్వెల్ లో మహేష్ పవర్ ఫుల్ లుక్ లో కనిపిస్తాడని.. అది ఫ్లాష్ బ్యాక్ కి లీడ్ అని తెలుస్తోంది. ప్రకాష్ రాజ్ పాత్ర పాయింట్ ఆఫ్ వ్యూలో వచ్చే ఈ ట్విస్ట్, గొప్ప థ్రిల్లింగ్ ఎలిమెంట్ గా నిలుస్తోందని.. పైగా ఈ ట్విస్ట్ ఎవ్వరూ ఊహించని విధంగా ఉంటుందని.. మహేష్ పాత్రలోని సరికొత్త వేరియేషన్స్ ను చూపిస్తోందని తెలుస్తోంది. మొత్తానికి ఈ ఇంటర్వెల్ సీక్వెల్ లో వచ్చే ఓ యాక్షన్ సీక్వెన్స్ కూడా హైలైట్ గా ఉంటుందట.కాగా గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తోంది. పైగా ఈ కథలో ఫ్యామిలీ సెంటిమెంట్ కూడా హైలైట్ గా ఉంటుందట. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %ు% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాని నిర్మిస్తోంది.

# బాలయ్య క్యారెక్టర్ పై క్రేజీ గాసిప్



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో బాలయ్య క్యారెక్టర్ కి ఓ వీక్ నెస్ ఉంటుందని.. అది మతిమరుపు అని.. సినిమాలో మెయిన్ స్క్రీన్ ప్లే మొత్తం ఈ వీక్ నెస్ మీదే నడుస్తోందని.. ఈ క్రమంలో వచ్చే యాక్షన్ అండ్ కామెడీ సీన్స్ మెయిన్ హైలైట్ గా నిలుస్తాయని తెలుస్తోంది. మరి ఈ సినిమాలో బాబీ బాలయ్య ఫ్యాన్స్ కోసం ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. అన్నట్టు ఈ సినిమా బాలయ్య టైపు ఫక్తు యాక్షన్ డ్రామా కాదు అని.. ఇదొక ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ తో సాగే ఎమోషనల్ డ్రామా అని ఇప్పటికే వార్తలు వచ్చాయి.ఇప్పుడు బాలయ్య క్యారెక్టర్ కి సంబంధించి కొత్త అప్ డేట్ వినిపిస్తోంది. మొత్తానికి బాలయ్య ఈ సారి కొత్తగా కనిపించబోతున్నారు. అన్నట్టు పాలిటిక్స్ నేపథ్యంలో కూడా ఓ ఫ్లాష్ బ్యాక్ ఉంటుందట. ఏది ఏమైనా ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో కూడా బాలయ్య డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు.

# బాహుబలి బ్యాచ్‌తో రేణుదేశాయ్..అకీరా!






రాజమౌళి విజువల్ వండర్ బాహుబలి నార్వేలో స్పెషల్ స్క్రీనింగ్ జరిగిన సంగతి తెలిసిందే. నార్వేలోని స్టావెంజర్ ఒపేరా హౌస్‌లో జరిగిన స్క్రీనింగ్‌కు రాజమౌళి.. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు.. నిర్మాత శోభు యార్లగడ్డ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు రేణు దేశాయ్ ..తనయుడు అకీరానందన్ కూడా హాజరైన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రదర్శన అనంతరం రేణు దేశాయ్ సోషల్ మీడియాలో చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ స్పందించారు. ఓ భారతీయ సినిమా అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉంద్. మా లాంటి ప్రేక్షకుల కోసం మీరు ఇచ్చిన ఈ సినిమా ఎక్స్‌పీరియన్స్ ను మాటల్లో చెప్పలేను. స్టావెంజర్ లో సినిమా చూసేందుకు నన్ను..అకీరానిన ఆహ్వానించినందుకు శోభు గారికి థాంక్స్. ప్రేక్షకులు షోలో భాగంగా కొన్ని నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారని అన్నారు. స్టావెంజర్ లో దిగిన కొన్ని ఫోటోల్ని ...వీడియోని ఆమె షేర్ చేసారు. బాహుబలి టీమ్ తో పాటు రేణు దేశాయ్ కూడా ఉండటం విశేషం అనే చెప్పాలి. టాలీవుడ్ లో చాలా మంది సెలబ్రిటీలున్నా ఎవర్నీ ఆ టీమ్ ఆహ్వానించలేదు. ప్రత్యేకంగా రేణుని ఆహ్వానించి స్టావెంజర్ ఎక్స్ పీరియన్స్ అందించారు. ఈ నేపథ్యంలో కొత్త సందేహాలు తెరపైకి వస్తున్నాయి. అకీరా నందన్ ని పరిచయం చేసే బాధ్యతలు ఏవైనా ఆర్కా మీడియా తీసుకుంటుం దా? అన్న డౌట్ రెయిజ్ అవుతుంది. పవన్ కళ్యాణ్ తో విడాకుల అనంతరం రేణు దేశాయ్ పిల్లలిద్దరితో పూణే లో స్థిర పడిన సంగతి తెలిసిందే. మరాఠీ పరిశ్రమలో కెరీర్ బిల్డ్ చేసుకుంటుందని భావించినా రేణు ఆ విధంగా బిజీ కాలేదు. పూణే వెళ్లినా మనసంతా హైదరాబాద్ లోన ఉంది. పవన్ తో విడాకులు అయినా ఆయన రాజకీయ జర్నీ విషయంలో అప్పుడప్పుడు భాగమవుతున్నారు. ఆయనకు సహకారం అందించాలని కోరుతున్నారు. ఆ రకంగా మీడియా అటెన్షన్ డ్రా చేస్తున్నారు. ఆమె చేసిన కామెంట్లు నెట్టింట ఎప్పటికప్పుడు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే.

# బన్నీకి నో చెప్పిన కావ్యకళ్యాణ్ రామ్!



బన్నీ నాతో నటిస్తావా? అని కావ్యకళ్యాణ్ రామ్ ని అడిగితే ఏమందో తెలుసా? మరో ఆలోచన లేకుండా నో అనేసింది. నేను మీతో నటించడం ఏంటి? అని బిల్డప్ ఇచ్చింది. అవును అయితే ఇదంతా ఇప్పుడు జరిగింది కాదు. కొన్నేళ్ల క్రితం కావ్య చైల్డ్ ఆర్టిస్ట్ గా ఉన్న సమయంలో ఈ సన్నివేశం చోటు చేసుకుంది. కావ్య బాల నటిగా చాలా సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. పెద్దయ్యాక హీరోయిన్ గా అవకాశాలు కోసం ప్రయత్నించినా ఆరంభంలో రానప్పటికీ ఇప్పుడిప్పుడే బిజీ అవుతుంది. అమ్మడి ప్రతిభని గుర్తించి అవకాశాలు ఇస్తున్నారు. బలగం సినిమాతో బాగా ఫేమస్ అయింది. ఈ నేపథ్యంలో కొత్త అవకాశాలు బాగానే వస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా పాల్గొంటుంది. మరి అమ్మడు నో ఎలా చెప్పిందో తెలుసా? ఆ వివరాల్లోకి వెళ్తే...డైరెక్టర్ రాఘవేంద్రరావు గారు ఓ ఫంక్షన్ లో నన్ను చూసారుట. నా కళ్లు ఆయనకు బాగా నచ్చడంతో గంగోత్రిలో హీరోయిన్ చిన్నప్పటి పాత్రలో నటించమన్నారు. అప్పుడు నాకు ఏ విషయాలు పెద్దగా తెలియదు. సినిమా షూటింగ్ కి ప్లే గ్రౌండ్ కి వెళ్లినట్లు వెళ్లేదాన్ని. అలా మొదలైన ప్రయాణం చాలా సినిమాల్లో నటించగలిగాను. చిరంజీవి.. బాలకృష్ణ.. వెంకటేష్.. పవన్ కళ్యాణ్.. అల్లు అర్జున్ లాంటి బిగ్‌స్టార్స్‌తో నటించే అవకాశం లభించింది. పెద్దయ్యాక నాతో హీరోయిన్ గా నటిస్తావా? అని గంగోత్రి సమయంలోనే బన్నీ అడిగారు. అప్పటికీ మీరంతా ముసలోళ్లు అయిపోతారు అన్నాను. నేను చేయనని చెప్పాను. నేను పెద్దయ్యాను. కానీ ఆయన మాత్రం ఇప్పటికీ అలాగే ఉన్నారని- నవ్వేసింది. ఈ భామ స్వస్థలం కొత్తగూడెం అట. కానీ పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. లా చదివింది. న్యాయవాదిగా స్థిరపడాలనుకుంది. కానీ కరోనా అమ్మడిలో మార్పులు తెచ్చింది. ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు మళ్లీ సినిమాల్లో ప్రయత్నిస్తే ఎలా ఉంటుదని ఓ ప్రయత్నం చేసి సక్సెస్ అయిందిట. అయితే కెరీర్ గురించి ముందుగానే రాఘవేంద్రరావు తో చర్చించిందిట. కొన్ని సినిమాలు చేసినా ప్రేక్షకులకు కలకాలం గుర్తిండిపోయే పాత్రలు చేయ్ అని సలహా ఇచ్చారుట.


# వరుణ్ తేజ్ టార్గెట్ చేసి తప్పు చేసాడు!



సక్సెస్ కన్నా! ఫెయిల్యూర్ ఎన్నో విషయాలు తెలిసేలా.. తెలుసుకునేలా చేస్తుంది. పనిలో మరింత శక్తి వంతంగా తయారవ్వడానికి ఫెయిల్యూర్ దోహద పడుతుంది. ఫెయిలైన వాడే మళ్లీ అలాంటి తప్పిదాలు చేయకుండా జాగ్రత్త పడతారు. ఫెయిల్యూర్స్ నుంచే ఎక్కువ పాఠాలు నేర్చుకోవడానికి స్కోప్ ఉంటుంది. తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ వ్యాఖ్యల్ని సమర్థించారు. తాను కెరీర్ లో ఫెయిలైన విధానాన్ని..వాటి నుంచి ఆయన నేర్చుకున్న పనితీరును విశదీకరించాడు. తాజాగా ఆయన హీరోగా నటించిన గని చిత్రం వరాజయం గురించి స్పందించారు. గని నాకు ఫస్ట్ ఫ్లాప్ కాదు. దానికి ముందు కొన్ని ఫ్లాప్ చిత్రాలున్నాయి. సక్సెస్ కంటే ఫెయిల్యూర్స్ తోనే ఎక్కువ విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. మిస్టర్ సినిమా ఫ్లాప్ అయ్యాక తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకున్నా. ఆ తర్వాత అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా ఫిదా, తొలి ప్రేమ సినిమాల విషయంలో జాగ్రత్తపడ్డా. గని ఫ్లాప్ ఎలా అయిందంటే? ప్రతీ సినిమాకి టార్గెట్ ఆడియన్స్ ఉంటారు. కానీ ఈ సినిమాతో అందరికీ చేరువ అవ్వాలనుకున్నాం. అలా ప్రతీ అంశాన్ని కథలో భాగం చేసాం. అదే మేము చేసిన పెద్ద తప్పు. సరైన స్పోర్ట్స్ నేపథ్యం గల సినిమా తీయాలనుకున్నాం. కానీ దాన్ని తెరకెక్కించడంలో తప్పులు జరిగాయి. రిలీజ్ కి ముందే నాకు సీన్ అర్థమైంది. కానీ ఎక్కడో చిన్న నమ్మకం ఉండేది. కానీ సక్సెస్ అవ్వలేదు అని అన్నాడు. గని సినిమాలో వరుణ్ తేజ్ బాక్సర్ పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ పాత్ర కోసం ప్రత్యేకంగా విదేశాల్లో సన్నదం అయ్యాడు. బాక్సింగ్ ట్రైనింగ్ అక్కడే తీసుకున్నాడు. బాడీలో చాలా రకాల మార్పులు చేసాడు.

లుక్ పరంగా చాలా కష్టపడ్డాడు. సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నాడు. ఈ చిత్రాన్ని కిరణ్ కొర్ర పాటి తెరకెక్కించాడు. ఇదే సినిమాతో అల్లు బాబి నిర్మాతగా పరిచయం అయ్యారు. సుధ ముద్దతో కలిసి ఈ చిత్రాన్ని 30 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. కానీ బాక్సాఫీస్ వద్ద 6 కోట్లే తెచ్చింది.

# చరణ్ సినిమాలో తమిళ హీరో ?



దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా "గేమ్ చేంజర్" సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం తర్వాత రామ్ చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో ఓ భారీ చిత్రం చేయబోతున్నాడు. ప్రస్తుతానికి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం షూటింగ్ జనవరిలో ప్రారంభం కానుందని టాక్ నడుస్తోంది. పైగా ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో విజయ్ సేతుపతి నటిస్తాడని అంటున్నారు. ఇంతకీ, విజయ్ సేతుపతి పాత్ర విలన్ పాత్రనా ?, లేక సపోర్టింగ్ పాత్రనా అనేది చూడాలి. ఇప్పటికే బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన 'ఉప్పెన' చిత్రంలో నటించిన విజయ్ సేతుపతి, మళ్లీ చరణ్ సినిమాలో కూడా నటిస్తున్నాడు అన్నమాట. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ తో నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు. చరణ్ నుంచి ఓ రంగస్థలం తరహా ఓ నేచురల్ అండ్ రస్టిక్ డ్రామా రాబోతుందని అంటున్నారు.

జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989